మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త


హైకోర్టు న్యాయాధీశులకు శాలువాతో సత్కరిస్తున్న ఈవో వీరేశం

వనదుర్గామాత

దుర్గమ్మ....మమ్మేలు మాయమ్మ

దుర్గమ్మ నామస్మరణలో దద్దరిల్లిన ఏడుపాయల..
అమ్మను దర్శించుకున్న హైకోర్టు న్యాయాధీశులు, అదనపు కలెక్టర్....

పాపన్నపేట, మార్చి 8, ప్రభాతవార్త : ముగ్గురమ్మల మూలపుటమ్మ మాయమ్మ దుర్గమ్మ....మమ్మేలు మాయమ్మ అంటూ భక్తుల నామస్మరణలతో ఏడుపాయల చిట్టడవి దద్దరిల్లింది. ఆదివారం ప్రభుత్వ సెలవుదినం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారి దర్శనం కోసం గంటల తరబడి క్యూలైన్లో వేచి ఉండాల్సి వచ్చింది. ఐతే స్థానికులతో పాటు సుదూర ప్రాంతాల నుంచి భక్తులు ఏడుపాయలకు చేరుకొని దుర్గామాతను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దీంతో ఎక్కడ చూసినా భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారికి ఒడి బియ్యం కుంకుమార్చనలు, తలనీలాలు సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. ఇందులో భాగంగా వేద పండితులు శంకర శర్మ, పార్థివ్ శర్మ, రాము, నాగరాజు, రాజశేఖర్ శర్మ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తులకు ఇబ్బందులు రాకుండా ఏడుపాయల నూతన ఈవో వీరేశం ఆలయ సిబ్బంది, సూర్య శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి, బ్రహ్మచారి, నర్సింలు, బత్తినీ రాజు, వరుణ చారి, నరేష్, తదితరులు ఏర్పాట్లు చేయగా ఎలాంటి సంఘటనలు జరగకుండా ఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్ తగిన బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

దుర్గమ్మ సన్నిధిలో హైకోర్టు న్యాయాధీశులు, అదనపు కలెక్టర్

జగత్ జనని వనదుర్గ భవాని మాతను హైకోర్టు న్యాయాధీశులు సురేష్, జిల్లా అదనపు కలెక్టర్ నగేష్‌లు దర్శించుకున్నారు. వారు ఆదివారం ఏడుపాయలకు చేరుకోగా ఆలయ ఇఓ వీరేశం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరంవారు వన దుర్గభవానిమాతను దర్శించుకుని ప్రత్యేక అర్చన పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ ఇఓ వీరేశం శాలువాతో సత్కరించి అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు.

హెచ్‌పివి టీకాను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ హైమావతి

హెచ్‌పివి టీకాను ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ హైమావతి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి: జిల్లాలోని 6 కేంద్రాల్లో హెచ్‌పివి వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.హైమావతి అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్‌పివి టీకా కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలోని 10147 మంది 14 యేండ్ల బాలికలందరూ హెచ్‌పివి వ్యాక్సిన్ తీసుకునేలా తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. టీకా తీసుకోవడం వలన గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ నివారించవచ్చని టీకా ఒక డోస్ తీసుకుంటే సరిపోతుందన్నారు. టీకాపై ప్రజలు ఎలాంటి అపోహలకు గురికా వద్దన్నారు. కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్ఓ ధనరాజ్, డిప్యూటి డిఎంఅండ్‌హెచ్ఓ శ్రీనివాస్, వైద్యులు వినోద్ బాబ్జి, దీప్తి ప్రియాంక, శ్రీకాంత్, జ్యోతి, సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

అంతర్జాతీయ మహిళ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని కోమటిచెరువు కట్టపై అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ పుట్టింటిలో మహిళ మొదటి దైవం తల్లి అన్నారు. దేశంలో రోజు రోజుకూ ఓల్డేజ్ హోమ్‌ల సంఖ్య పెరుగు తున్నాయని వాటిని తగ్గించేలా అంద రూ సహకరించాలన్నారు. అత్తమామలను తల్లిదండ్రుల వలే చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి మహిళపై ఉందన్నారు. అనంతరం అంబిటస్ పాఠశాల విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

హెచ్‌పివి వ్యాక్సినేషన్‌ని ప్రారంభించిన ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్..

నారాయణఖేడ్, మార్చి 8, ప్రభాతవార్త : నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఏరియా హాస్పిటల్‌లో ఆదివారం హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమ హారతి ప్రారంభించారు. గర్భాశయ క్యాన్సర్ నివారణలో భాగంగా ఈ హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పివి) వ్యాక్సిన్ కార్యక్రమం చేపట్టబడింది. అనంతరం స్వయాన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి బాలికలకు వ్యాక్సినేషన్ ఇవ్వడం జరిగింది.

హెచ్‌పివి వ్యాక్సినేషన్ వేస్తున్న ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్‌లు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీని పట్టుకున్న పోలీసులు

కొల్చారం, మార్చి 8, ప్రభాతవార్త :
అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీని శుక్రవారం రాత్రి కొల్చారం పోలీసులు పట్టుకున్నారు.ఎస్ఐ అహ్మద్ మోహియుద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం ఎఎస్ఐ లక్ష్మి ్మ, పోలీస్ కానిస్టేబుల్ కృష్ణ శుక్రవారం రాత్రి మండల పరిధిలోని పోతం శెట్టిపల్లి వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అర్ధ రాత్రి 12 తర్వాత మెదక్ వైపు నుంచి కౌడిపల్లికి వెళ్తున్న ఇసుకలారీని ఆపారు. పత్రాలు చూపించమని పోలీసులు కోరగా ఎలాంటి అను మతిపత్రాలు లారీడ్రైవర్ రాజు చూపించలేదు. దీంతో ఇసుక లారీని కొల్చారం పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి సీజ్ చేశామని పోలీసులు తెలిపారు.

రామాయపల్లిలో ప్రవేటు ట్రాక్టర్ ద్వారా చెత్తను సేకరిస్తున్న దృశ్యం

నూతన పంచాయతీల్లో ట్రాక్టర్ల పంచాయతీ

చిన్నశంకరంపేట,మార్చి 8,ప్రభాతవార్త: నూతనంగా ఏర్పడ్డ గ్రామ పంచాయతీల సమస్యలను పరిష్కరించాలని సర్పంచులు కోరుతున్నారు. చిన్నశంకరంపేట మండలంలో 29 గ్రామ పంచాయతీలుండగా నూతనంగా రెండు గ్రామ పంచాయతీలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. డిసెంబర్‌లో నిర్వహించిన పంచాయతీ ఎన్నికల్లో నూతంగా ఏర్పడ్డ పంచాయతీలో ప్యాటగడ్డ, రామాయపల్లి రెండు గ్రామాలకు సర్పంచులుగా లావణ్య,రేణుకలు ఎన్నికయ్యారు. ఇరు గ్రామాల్లో చెత్తను సేకరించడానికి ట్రాక్టర్‌ను మంజూరు చేయాలని మండల అధికారులకు తెలిపినప్పటికి పట్టించుకోలేదని ఇరు గ్రామాల సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెత్త పెరుకుపోవడంతో గ్రామస్థుల ఇబ్బందులు చూడలేక ప్రవేటుగా ట్రాక్టర్‌తో రెండు రోజులకు ఒకసారి ఏర్పాటు చేసి చెత్తను సేకరిస్తున్నట్లు సర్పంచులు తెలిపారు. పంచాయతీల్లో పరిశుభ్రతే లక్ష్యంగా చేత్త సేకరణ కోసం గత ప్రభుత్వంలో

పేరుకే మండలం.. అభివృద్ధి శూన్యం..

నార్సింగిలో అద్దె భవనాల్లోనే ప్రభుత్వ ఆఫీసులు....

నార్సింగి, మార్చి 8, ప్రభాతవార్త :
నార్సింగి మండల కేంద్రంగా ఏర్పడి తొమ్మిది సంవత్స రాలు గడిచాయి. కానీ ఇప్పటికీ అభివృద్ధికి ఆమడ దూరం లో ఉన్నది. ప్రభుత్వ కార్యాలయాలకు శాశ్వత భవనాలు లేవు. అద్దెభవనాల్లో అరకొర సౌకర్యాల నడుమనే కొట్టు మిట్టాడుతున్నాయి.

మండలాల పునర్విభజనలో భాగంగా నార్సింగి మండల కేంద్రంగా 9 గ్రామపంచాయతీలతో 2016 అక్టోబరు 10న నూతన మండలాన్ని ప్రకటించారు. కొత్త మండలంలో ప్రభుత్వ కార్యాలయాలను తాత్కాలికంగా అద్దెభవనాల్లో ఏర్పాటు చేశారు. మరికొన్ని శాఖల కార్యా లయాలను అసలే ఏర్పాటు చేయలేదు. కొత్త మండలం కోసం డిమాండ్ చేసిన ప్రజా ప్రతినిధులు మండలం ఏర్పాటైన అనంతరం వసతుల కల్పనపై శ్రద్ధ చూపలేదు. దీంతో జిల్లా అధికారులు సైతం కార్యాలయాలకు శాశ్వత భవనాల ఏర్పాటుకు చొరవ చూపలేదు.

మండలంలో అద్దె భవనాలే దిక్కు....း

నూతన మండలం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు గడిచినా.. ఇప్పటికీ పలు కార్యాలయాలు అద్దె భవనాల్లోనే

నార్సింగిలో అద్దెభవనంలో కొనసాగుతున్న మండల ప్రజా పరిషత్ కార్యాలయం

కొనసాగుతున్నాయి. ఎంపిడిఓ, పోలీస్ శాఖ, విద్యాశాఖ, పశు వైద్య శాఖ కార్యాలయాలు అరకొర వసతుల నడుమ ఇరుకు భవనాల్లోనే కొనసాగుతున్నాయి. కుమ్మర సంఘం నిర్మించిన భవనంలో పోలీస్ స్టేషన్, ప్రవేట్ భవనంలో ఎంపిడిఓ, బిసి హాస్టల్లో పశువైద్యశాఖ, ప్రభుత్వ పాఠశాల లో విద్యాశాఖ, కొనసాగుతున్నది. సొంత భవనాలు లేకపోవడంతో సిబ్బందితో పాటు కార్యాలయాలకు పనుల నిమిత్తం వచ్చే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

"లక్ష జరిమానా" తీర్మానం నీరుగారిందా....?

ధర్మారంలో విచ్చలవిడిగా అక్రమ మద్యం అమ్మకాలు...
బెల్ట్ షాపుల నిర్వాహకులను పట్టుకున్నా చర్యలు శూన్యం...
పంచాయతీ పాలకవర్గంపై యువత ఆగ్రహం...!!

రామాయంపేట, మార్చి 8, ప్రభాతవార్త : మెదక్ జిల్లా రామాయంపేట మండల పరిధిలోని ధర్మారం గ్రామంలో అక్రమ మద్యం అమ్మకాలు మళ్లీ తెరపైకి వచ్చా యి. ఆదివారం గ్రామంలో బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయిస్తున్న నిర్వాహకులను కొందరు గ్రామస్థులు, యువ కులు పట్టుకొని గ్రామపంచాయతీ కార్యాలయానికి తీసుకు వచ్చారు. మద్యం సీసాలతో పాటు అమ్మకం దారులను కూడా పట్టుకుని పాలకవర్గానికి సమాచారం ఇచ్చారు.

ఈ విషయమై సర్పంచ్ శ్రీనివాస గౌడ్ మరియు వార్డు సభ్యులు అక్కడికి చేరుకున్నప్పటికీ పరిస్థితుల్లో పెద్దగా మార్పు కనిపించలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ మద్యంఅమ్మకాలపై కట్టుదిట్టమైన చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేసినప్పటికీ బెల్ట్ షాప్ నిర్వాహకులపై స్పష్టమైన చర్యలు తీసుకోలేకపోయారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.గత సర్పంచ్ ఎన్నికల అనంతరం ధర్మారం గ్రామంలో అక్రమ మద్యం అమ్మకాలు పూర్తిగా నిలిపివేయాలని గ్రామపంచాయతీ పెద్ద ఎత్తున మద్యపాన నిషేధ ర్యాలీ నిర్వహించి, మద్యం అమ్మిన వారికి "లక్ష రూపాయల జరిమానా" విధిస్తామని ఘనంగా తీర్మానం చేశారు. అయితే ఆదివారం జరిగిన ఘటన ఆ తీర్మానానికి విరుద్ధంగా కనిపించిందని గ్రామస్థులు పేర్కొంటున్నారు.

బెల్ట్‌షాపు నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలంటూ పోలీసులతో వాగ్వాదానికి దిగిన గ్రామస్థులు, యువకులు

ఈ ఘటన నేపథ్యంలో పంచాయతీ కార్యాలయం వద్ద సుమారు రెండు గంటల పాటు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మద్యం అమ్మకందారులను పట్టుకున్న గ్రామ స్థులు జరిమానా విధించాలని పట్టుబట్టగా, వారు పోలీసు లను పిలిపించి పరిస్థితిని సద్దుమణిగించే ప్రయత్నం చేశారు.

దీంతో గ్రామంలో అక్రమ మద్యం అమ్మకాల నియంత్రణపై గ్రామపంచాయతీ వైఖరి ఏమిటని యువత ప్రశ్నిస్తోంది. గ్రామస్థుల సమక్షంలో చేసుకున్న తీర్మానాలు అమలు చేయ డంలో పాలకవర్గం విఫలమైందంటూ గ్రామంలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

కాగా గ్రామపంచాయతీ తీర్మానానికి వ్యతిరేకంగా మద్యం విక్రయాలు జరిపితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలన్నదే లక్ష్యం

-సేంద్రియ వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహించడం కేవికే ప్రథమ స్థానం
-రైతులకు వసతి గృహం కట్టడం సంతోషకరం
-200 గ్రామాల రైతులకు7 మంది సైంటిస్టులు
-కెవికెను అభినందించిన కేంద్ర హోం సహాయ మంత్రి



రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న కేంద్ర హోం వ్యవహారాల సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

కౌడిపల్లి, మార్చి 7, ప్రభాతవార్త: దేశ వ్యాప్తంగా సేంద్రియ వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపించి, రైతులు తమ ఆదాయాన్ని రెట్టింపు చేయాలందే మోడీ ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర హోం వ్యవహారాల సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం నాడు మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలోని తునికి గ్రామ శివారులోని డా. రామానాయుడు గ్రామీణ వ్యవసాయ విజ్ఞాన విద్యసంస్థలో కృషి విజ్ఞాన కేంద్రం (కెవికే) నందు ఆహార ప్రాసెసింగ్ ల్యాబ్, రైతు వసతి గృహాలను ప్రారంభోత్సవ కార్యక్రమాలకు కేంద్ర హోం వ్యవహారాల సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, మెదక్ ఎంపి రఘు నందన్ రావు, భారత వ్యవసాయ పరిశోధన మండలి డైరెక్టర్ జనరల్ డిఎడిఈ కార్యదర్శి డాక్టర్ మంగీలాల్ జాట్, అఖిల భారతీయ కార్యకారని సదస్య భాగయ్య, ఇతర ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరైనారు. ముందుగా కేంద్ర హోం వ్యవహారాల సహాయం మంత్రి బండి సంజయ్ కుమార్ పోలీస్‌ల గౌరవ వందనం స్వీకరించినాడు, అనంతరం కెవికె ఆవరణంలో నూతనంగా నిర్మించిన వ్యవసాయ రైతు శిక్షణ వసతి గృహం, ఫుడ్ ప్రాసెసింగ్ ల్యాబ్‌లను మెదక్ ఎంపితో కలిసి బండి సంజయ్ ప్రారంభించి, జీవ నియంత్రణ ప్రయోగశాలను పరిశీలించారు. అనంతరం ఫుడ్ ప్రాసెసింగ్ ల్యాబ్‌లో పరికరాల పనితీరు ల్యాబ్ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. తదుపతి కృషి విజ్ఞాన కేంద్రంతో సేంద్రియ వ్యవసాయం చేస్తున్న వివిధ పంటలను, సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల ఎగ్జిభిషన్లను పరిశీలించారు. అనంతరం మొక్క నాగారు. కేవికేలో ఏర్పాటు చేసిన సమావేశంలో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. సేంద్రియ వ్యవసాయ రంగంలో రైతులను తయారు చేయడం ఏకలవ్య ఫౌండేషన్ ముందు చూపుతో వ్యవహరిస్తుందని ఆయన అన్నారు. కెవికెలో రైతులకు వసతి గృహం కట్టడం మంచి ఆలోచన, అదే విధంగా ఫుడ్ ప్రాసెసింగ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయడం అద్భుతం అని అయన కెవికెను ప్రశంసలతో ముంచేతినారు. 200 గ్రామాల రైతులకు 7మంది శాస్త్రవేత్తలు ఇక్కడ పనిచేయడం మాములు విషయం కాదని ఆయన వెల్లడించారు. రైతులకు ఏకష్టమైనా, ఏ ఇబ్బందున్న వారి సమస్యలు పరిష్కారం కోసం కెవికె ముందుకు వస్తుందన్నారు. మంచి విద్యార్థులను తయారు చేస్తూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం కెవికె కృషి చేస్తుందని ఆయన గుర్తు చేశారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించాలని ఆలోచనలతో ముందు చూపుతో వ్యవహరిస్తున్న కెవికె రైతు కూలీల కోరతను తీర్చడానికి డ్రోన్‌ల ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆందిపుచ్చుకుంటుందని ఆయన తెలిపారు. రైతుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెటుతుందని ఆయన అన్నారు.


కెవికె తునికిలో ఏర్పాటు చేసిన ఆహార ప్రాసెసింగ్ ల్యాబ్, రైతు వసతి గృహం ప్రారంభించిన కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, మెదక్ ఎంపి రఘునందన్‌లు

విజేతలకు అవార్డుతో పాటు బహుమతి అందిస్తున్న బండి సంజయ్

కరీంనగర్ పార్లమెంట్ క్రీడల్లో మెరిసిన హుస్నాబాద్ పాలిటెక్నిక్ విద్యార్థులు

కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ చేతుల మీదుగా కోకో జట్టుకు అవార్డు

హుస్నాబాద్ రూరల్, మార్చి 8, ప్రభాతవార్త
ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో నిర్వహించిన క్రీడా పోటీల్లో హుస్నాబాద్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల కోకో జట్టు ప్రతిభ కనబరిచి అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో విజేతలుగా నిలిచింది.ఈ సందర్భంగా విజేతలైన జట్టుకు ఆదివారం రోజున కరీంనగర్‌లో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా అవార్డుతో పాటు బహుమతులు అందజేశారు. విద్యార్థుల ప్రతిభను మంత్రి అభినందించి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షి ంచారు.కళాశాల విద్యార్థులు క్రీడల్లో చూపిన ప్రతిభపై ప్రభుత్వ పాలిటెక్నిక్ హుస్నాబాద్ ప్రిన్సిపల్ పంచదార శ్రీదేవి హర్షం వ్యక్తం చేశారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను హెచ్వోడీలు శ్రీను, ఇందు, గీతా రాణి, ఓఎస్ వెంకటేశం, కళాశాల ఇంచార్జ్ పీడీ మోహన్ నాయక్, ఉపన్యాసకులు, కళాశాల సిబ్బంది అభినందించారు.

రాళ్లకత్వలో 286 సర్వే నంబర్ నుంచి

మొరం తరలింపుపై రైతుల ఆందోళన

జిన్నారం, మార్చి 8, ప్రభాతవార్త : రాళ్లకత్వ గ్రామంలో 286 సర్వే నంబర్ నుంచి మొరం ఎల్ఈడి ప్లాంట్‌కు తరలిస్తున్న నేపథ్యంలో స్థానిక రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. తమ భూముల్లో ఉన్న మొరాన్ని తరలించవద్దని కోరుతూ గ్రామ ప్రజలు, రైతులు కలిసి రెవెన్యూ తహసీల్దార్‌కు మెమోరాండం అందజేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ ఆది గీత రామకృష్ణ మాట్లాడుతూ, 286 సర్వే నంబర్‌లో రైతుల భూముల్లో ఉన్న మొరాన్ని అనుమతి లేకుండా తరలించడం తగదని తెలిపారు. రైతుల హక్కులను కాపాడాలని, వెంటనే మొరం తరలింపును నిలిపివేయాలని అధికారులను కోరారు.గ్రామ ప్రజలు కూడా మాట్లాడుతూ, తమ భూములకు నష్టం కలిగేలా మొరం తరలిస్తే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని చెప్పారు. అందువల్ల సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

జాతీయ రహదారి విస్తరణలో నష్టపోయే ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తాం

పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు, మార్చి 8, ప్రభాతవార్త : జాతీయ రహదారి విస్తరణలో భాగంగా బిహెచ్ఈఎల్ చౌరస్తా నుండి రుద్రారం గ్రామ శివారు వరకు చేపడుతున్న పనుల్లో భూములు, ఇల్లు, దుకాణ సముదాయాలు నష్టపోయే ప్రతి ఒక్కరికి సంపూర్ణ న్యాయం చేస్తామని, ఈ విషయంలో ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జాతీయ రహదారి విస్తరణ పనులపై శనివారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వ హించారు. అనంతరం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని రుద్రారం వార్డు కార్యాలయంలో గ్రామస్తులతో సమావేశమయ్యారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ.. జాతీయ రహదారి విస్తరణలో రెండు వైపులా 100 ఫీట్ల చొప్పున రహదారి నిర్మాణం చేపడుతున్నారని, ఇదే విధానం రుద్రారంలో అమలు అయితే ప్రజలు విలువైన ఆస్తులు కోల్పోయే దుర్భర పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆయన అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. రహదారి విస్తరణలో రుద్రాయ పరిధిలో మొత్తం 78 ఆస్తులకు విగాథం కలుగుతోందని తెలిపారు.ప్రజల విజ్ఞప్తి మేరకు 50 లేదా 60 ఫీట్ల వరకే రహదారి విస్తరణ పనులు చేపట్టాలని ఆయన సూచించారు. దీంతో పాటు రహదారి విస్తరణలో ఆస్తులు కోల్పోతున్న బాధితులకు మెరుగైన నష్టపరిహారంతో పాటు.. స్థలాలు కేటాయించాలని కోరారు. ఈ అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రజలకు పరిహారం అందించేందుకు కృషి చేస్తామని జాతీయ రహదారుల సంస్థ ఈఈ ప్రకాష్ తెలిపారు. దీంతో పాటు ఆస్తులు కోల్పోతున్న బాధితులకు గ్రామంలో మరో చోట స్థలాలు కేటాయించేలా ప్రభుత్వానికి విన్నవిస్తామని ఆర్డీవో పాండు తెలిపారు. ఈ అంశంలో గ్రామస్తులు ఎటువంటి ఆందోళనకు గురికావద్దని ఎమ్మెల్యే జీఎంఆర్ భరోసా అందించారు. రహదారి విస్తరణల జాప్యం పైన ఎమ్మెల్యే ఆగ్రహం...జాతీయ రహదారి విస్తరణ పనులు ఆశించిన మేరకు జరగడం లేదని, వివిధ శాఖల అధికారుల మధ్య సమన్వయ లోపం మూలంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు ఉత్పన్నం అవుతున్నాయని ఎమ్మెల్యే జీఎంఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్దేశించిన గడువు లోగా పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. స్థానిక అధికారుల సహకారం తీసుకోవడంతో పాటు, ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవో పాండు, ఇస్నాపూర్ మున్సిపల్ చైర్మన్ సుమలత, జాతీయ రహదారుల సంస్థ ఈఈ ప్రకాష్, డిఈ రామకృష్ణ, విద్యుత్ శాఖ డిఈ భాస్కరరావు, తహసిల్దార్ హరిబాబు, ఇస్నాపూర్ మున్సిపల్ కమిషనర్ వెంకట కిషన్, ట్రాఫిక్ సీఐ లాలు నాయక్, రుద్రారం కౌన్సిలర్లు పాండు, మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ఇథనాల్‌తో ఇబ్బందే : మాజీ ఎమ్మెల్యే బాలకిషన్

బెజ్జంకి, మార్చి 8, ప్రభాతవార్త : ఇథనాల్ ఫ్యాక్టరీ వలన చుట్టు పక్కల గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు.ఫ్యాక్టరీ నుంచి వెలువడుతున్న విషవాయువుల కారణంగా ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని వాపోయారు. చెడు వాసనతో గ్రామాల్లో జీవించడం కష్టమవుతుందన్నారు. పరిస్థితి ఎంతో తీవ్రంగా ఉందని ఉదయం బయటకు రావడానికి ప్రజలు జంకుతున్నారని తెలిపారు.అధికార పార్టీ అండదండలతోనే ఫ్యాక్టరీ కొనసాగుతుందన్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడొద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వెంటనే ఇథనాల్ ఫ్యాక్టరీని మూసివేయించాలన్నారు. ప్రజల ఆరోగ్యం, భద్రతపూఐ ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బాలకిషన్

శాంతి భద్రతల పరిరక్షణలో మహిళా పోలీసుల పాత్ర ఎంతో కీలకం...

రామాయంపేట సిఐ వెంకటరాజాగౌడ్...

రామాయంపేట, మార్చి 8, ప్రభాతవార్త : నేటి సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణలో మహిళా పోలీసుల పాత్ర ఎంతో ముఖ్య భూమిక పోషిస్తుందని రామాయంపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకట రాజాగౌడ్ అన్నారు. ఆదివారం నాడు అంత ర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రామాయంపేట పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న మహిళా పోలీస్ కానిస్టేబుళ్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామాయంపేట సీఐపీ వెంకటరాజా గౌడ్, ఎస్ఐలు మహిళా పోలీస్ సిబ్బందికి శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

రామాయంపేటలో మహిళా పోలీసులకు సన్మానం చేస్తున్న సిఐ వెంకటరాజాగౌడ్, ఎస్ఐ తదితరులు

నాచగిరిలో ఆధ్యాత్మిక సంబురానికి శ్రీకారం

-నాచగిరి క్షేత్ర గిరిప్రదక్షిణ పూర్వజన్మ సుకృతం
-వార్షిక బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టిన స్వామీజీ
-శ్రీ నృసింహ నామస్మరణతో మార్మోగిన నాచగిరి కొండలు
-హాజరైన గురు మదనానంద పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి

వర్గల్, మార్చి 8 (ప్రభాతవార్త): తెలంగాణ జిల్లాల్లో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న నాచగిరి శ్రీ లక్ష్మీనృసింహస్వామి క్షేత్ర గిరి ప్రద క్షిణ పూర్వజన్మ సుకృతమని, లోక కళ్యాణార్థం నిర్వహిస్తున్న ఈ మహత్కార్యంలో పాల్గొన్న భక్తులకు ఆధ్యాత్మి అనుభూతి దక్కుతుందని గురు మదనానంద పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామీజీ ఉద్బోధించారు. ఆదివారం నాచగిరి క్షేత్రంలో గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని చైర్మన్ రవీందర్‌గుప్తా ఆధ్వర్యంలో ప్రారంభించగా, ఆలయ కార్యనిర్వహణాధికారి బెల్లంకొండ రంగాచారి, శ్రీనివాస్‌రెడ్డి, విజయ మోహన్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. అనంతరం స్వామీజీ భక్తులనుద్దేశించి అనుగ్రహ భాషణం చేస్తూ నారసిం హుడు నడయాడిన ఈ ప్రాంతం ఎంతో పవిత్రమైనదని, దర్శిస్తే సర్వ పాపాలు తొలగి ముక్తికి మార్గం దక్కుతుందని అన్నారు. స్వామివారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం పురస్కరించుకొని వైకుంఠ ద్వారం నుండి గిరి ప్రదక్షిణ చేయడం పుణ్యకార్యమని, చక్కటి ఫలితాలిస్తుందని, భగవన్నామ స్మరణతో మానసిక ప్రశాంతత దక్కుతుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం దిగ్విజయంగా జరగాలని స్వామీజీ ఆకాంక్షించారు. సనాతన ధర్మ పరిరక్షణ, ఆధ్యాత్మిక చింతన, ధార్మిక భావన తదితర గుర్తు చేస్తుండగా, ఈ సంస్కృతి వారసత్వాన్ని ప్రతి ఒక్కరూ స్వీకరించాలని కోరారు. పరమేశ్వరుడి కృప, భగవంతునిపై భక్తి, సేవాభావం, మనో నిగ్రహం, దాతృత్వం, ధర్మబద్ధమైన జీవనం తదితర మానవుడిని సన్మార్గంలో నడిపిస్తాయన్నారు.

నాచగిరి క్షేత్రంలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మాధవానంద సరస్వతి స్వామీజీ


గిరి ప్రదక్షిణను ప్రారంభిస్తున్న దృశ్యం

నగర కేంద్ర గ్రంథాలయ కార్యదర్శిని సత్కరిస్తున్న దృశ్యం

నగర కేంద్ర గ్రంథాలయ కార్యదర్శికి సన్మానం

చిక్కడపల్లి, మార్చి 8(ప్రభాతవార్త): ఆల్ ఇండియా ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను సంఘం అధ్యక్షులు పి.వి.రమణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజంలో వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళా మూర్తులను ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన సిటీ సెంట్రల్ లైబ్రరీ కార్యదర్శి పొట్లూరి పద్మజ, పి.వీరలక్ష్మి ౖ, జయలక్ష్మి ౖ, పూజారాథోడ్. ఎం రాధాలను అసోసియేషన్ అధ్యక్షులు పి.వి.రమణ సత్కరించారు. ఈ సాంబశివరావు, శివప్రసాదరావు, శ్రీనివాసులు, శివశంకర్‌రావు, కృష్ణ నాయక్, సతీష్ రాథోడ్, ఎం. రాధా, వెలుగు నాగార్జున, అల్లూరి బాలకృష్ణరావు, అల్లూరి నర్సింహారావు, టీ. కొమరయ్య, బి. పవన్ పాల్గొన్నారు.

మహిళలను సత్కరిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

విద్యానగర్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

చిక్కడపల్లి మార్చి 8 (ప్రభాతవార్త) : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం అడిక్‌మెట్ డివిజన్ పరిధిలోని విద్యానగర్ అచ్యుత రెడ్డి మార్గ్, బ్రహ్మంగారి గుడి సమీపంలో మహిళా దినోత్సవ వేడుకలను స్థానిక మహిళా ప్రతినిధులు కే.అనురాధ, ప్రేమలత, ప్రియాంక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, యువనాయకుడు ముఠా జయసింహ హాజరయ్యారు. అనంతరం మహిళలతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా పలువురు మహిళలకు చీరల పంపిణీ చేపట్టారు. అలాగే వివిధరంగాల్లో విశేష కృషిచేస్తున్న మహిళలను శాలువాలతో సత్కరించి గౌరవించారు. కార్యక్రమంలో సురేందర్ నేత, శీను, రవి యాదవ్, పవన్, ఏ. శ్రీనివాస్, హరీష్, అస్లాం, రాజు, విక్కీ చలం, మేడి సత్యనారాయణ, శ్యామల, శాంతి, మంగ, నాగులు, హర్షిత్ పాల్గొన్నారు.

మహిళలకు చీరెలు పంపిణీ చేస్తున్న జి.వెంకటరామయ్య

మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత

సైఫాబాద్, మార్చి 8 ప్రభాతవార్త: మహిళలు అభివృద్ధి చెందినప్పుడే దేశాలు అభివృద్ధి చెందుతాయని, మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యతని ప్రముఖ విద్యా వేత్త జి.వెంకటరామయ్య చెప్పారు. సమాజంలో స్త్రీలకు ఉన్నతమైన స్థానాలను కల్పించాలని, రాజ్యాంగ కల్పించిన ప్రతి హక్కును వారు పొందేవిధంగా ప్రతి ఒక్కరూ దోహదపడాలని ఆయన సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాని ్న పురస్కరించుకుని శ్రీకర సత్య సేవా సహకార సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం నాడిక్కడ జి.శైలేష్‌కుమార్ సౌజన్యంతో పేద మహిళలకు ఉచితంగా చీరెలు పంపిణి చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు.ఈ సమావేశంలో సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది నూతి శ్రీకర్‌శర్మ, సభ్యుడు మనిగండ్ల శ్రీనివాస్‌గుప్తా, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫార్వర్డ్ బ్లాక్ తెలంగాణ కన్వీనర్‌గా కొనసాగనున్న జోజిరెడ్డి

హైదరాబాద్, మార్చి 8 ప్రభాతవార్త : ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కమిటీ కన్వీనర్‌గా అంబటి జోజిరెడ్డి కొనసాగుతారని ఆపార్టీ స్పష్టం చేసింది. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కేంద్ర కమిటీ, పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ నాయకత్వంపై ప్రచారం చేస్తున్న తప్పుడు, ఆధార రహిత వార్తలను ఆపార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. దీనికి విరుద్ధంగా ప్రచారం జరుగుతున్న వార్తలు పూర్తిగా అసత్యం, కల్పితమని,రాజకీయ ఉద్దేశ్యాలతో ప్రచారం చేయబడుతున్నవని పేర్కొంది. బండా సురేంద్రరెడ్డి అకాల మరణం అనంతరం, డిసెంబర్ 4న హైదరాబాద్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర కమిటీ విస్తృత సమావేశంలో, కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి సమక్షంలో అంబటి జోజిరెడ్డిని తెలంగాణ రాష్ట్ర కమిటీ కన్వీనర్‌గా ఎన్నుకున్నారని తెలిపింది. అనంతరం జనవరి 10న కోల్‌కతాలో జరిగిన కేంద్ర కమిటీ సమావేశంలో ఈ నిర్ణయాన్ని అధికారికంగా ఆమోదించారు. పార్టీ తదుపరి రాష్ట్ర మహాసభ జరిగే వరకు, పార్టీ రాజ్యాంగం ప్రకారం కొత్త రాష్ట్ర కమిటీ ఎన్నికయ్యే దాకా అంబటి జోజిరెడ్డి రాష్ట్ర కన్వీనర్‌గా కొనసాగుతారని ఆపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి జి.దేవరాజన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల జావేద్ లతీఫ్, కొండ దయానంద్ అనధికారికంగా సమావేశాలు నిర్వహిస్తూ పార్టీ లోపల వర్గవాదం, విభేదాలు సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారని కేంద్ర కమిటీ గమనించింది. ఈ చర్యలపై వివరణ కోరుతూ వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయబడినాయి. పార్టీ సమిష్టి నిర్ణయాలను దెబ్బతీయడం లేదా పార్టీ ఐక్యతను బలహీనపరిచే చర్యలపై పార్టీ రాజ్యాంగం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కేంద్ర కమిటీ హెచ్చరిస్తోందని తెలిపారు. తెలంగాణలోని పార్టీ సభ్యులు, నాయకులు, మద్దతుదారులు తప్పుడు ప్రచారాలను నమ్మకుండా, పార్టీ సంస్థను బలోపేతం చేయడానికి అంబటి జోజిరెడ్డి పూర్తి సహకారం అందించాలని కేంద్ర కమిటీ కోరుతోందని పేర్కొన్నారు.

యుద్ధాన్ని ఆపి శాంతిని నెలకొల్పాలి

సైఫాబాద్, మార్చి 8 ప్రభాతవార్త: ప్రపంచ శాంతి, మానవత్వం కోసం యుద్ధాన్ని ఆపాలని అమెరికా, ఇజ్రాయెల్ దేశాలను డిమాండ్ చేస్తూ అనేక మంది ఎఐవైఎఫ్ కార్యకర్తలు ఆదివారం హిమాయత్‌నగర్‌లోని వై జంక్షన్ లో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వలి ఉల్లా ఖాద్రి, కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్య విధానాలు ప్రపంచానికి తీవ్ర విఘాతం కలిగిస్తున్నాయని, తక్షణమే అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు ఇరాన్‌పై యుద్ధం అపాలని డిమాండ్ చేశారు. ప్రపంచంలోని సామ్రాజ్యవాద శక్తులు రాజకీయ, ఆర్థిక ఆధిపత్యాన్ని పెంచుకునేందుకు మధ్యప్రాచ్య దేశాలను యుద్ధ వేదికగా మార్చే

వై జంక్షన్‌లో ధర్నా చేస్తున్న ఎఐవైఎఫ్ కార్యకర్తలు

మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించింది రాజీవ్‌గాంధీయే

మాజీ ఎంపి వి.హనుమంతరావు



పారిశుధ్య కార్మికులకు వాటర్‌బాటిల్స్ అందజేస్తున్న విహెచ్, చిత్రంలో మోతా రోహిత్, శంభు తదితరులు

హైదరాబాద్, మార్చి 8 ప్రభాతవార్త

మహిళలకు అన్నిరంగాల్లో ముందుకు తీసుకు రావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని మాజీ ఎంపి వి.హనుమంతరావు అన్నారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, బాగ్‌అంబర్‌పేట డివిజన్ రామకృష్ణనగర్ కమ్యూనిటీ హాల్‌లో ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విహెచ్‌తో పాటు ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు మోతా రోహిత్ ముదిరాజ్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పారిశుద్ధ కార్మికులకు, ఆశా వర్కర్లకు,అంగన్వాడీ టీచర్లకు శాలువాలతో సన్మానించి వారికి స్టీల్ వాటర్ బాటిల్స్ ను గిఫ్టుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వి.హనుమంతరావు మాట్లాడుతూ, మహిళలకు 33 రిజర్వేషన్ కల్పించిన గొప్ప నాయకుడు రాజీవ్‌గాంధీ అన్నారు. ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు మోతా రోహిత్‌ముదిరాజ మాట్లాడుతూ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్‌గౌడ్ మాట్లాడుతూ సృష్టికి మూలం మహిళ,మహిళలేనిది మనుగడ లేదని, ఈనాడు మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా ధీటుగా పనిచేస్తున్నారని, అందుకు నిదర్శనంగా ఆదివారం పారిశుద్ధ కార్మికులకు ఆశా వర్కర్లకు,అంగన్వాడీ టీచర్లకు కేక్ కటింగ్ చేసి శాలువాలతో సన్మానించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరికి స్టీల్ వాటర్ బాటిల్స్ ని అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణ్ యాదవ్, టిపిసిసివైస్ ప్రెసిడెంట్ అప్సర్ యూసుఫ్ జాహీ, టిపిసిసి సెక్రటరీ శంభుల శ్రీకాంత్ గౌడ్, ఈడెల్లి ప్రభాకర్, జమీర్ భాయ్, డివిజన్ ప్రెసిడెంట్ గడ్డం శ్రీధర్ గౌడ్, కోటంఅనిల్, సి. సుధాకర్, రావుల సుధాకర్, మహేష్ గౌడ్ , శ్రీనివాస్ రెడ్డి, రఘు, గడ్డం సునీల్ గౌడ్, రోహన్ గౌడ్,బస్తీ పెద్దలు రామకృష్ణ,అశోక్, సుబ్బారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బత్తుల రాంప్రసాద్

హాస్టల్‌ను 'డా.బి.ఆర్.అంబేడ్కర్ స్మారక భవన్'గా మార్చాలి

సైఫాబాద్, మార్చి 8 ప్రభాతవార్త: కాచిగూడ, నింబోలిఅడ్డ హాస్టల్‌ను డా. బాబూజగ్జీవన్‌రామ్ స్మారక భవనంగా మార్చడాన్ని సహించేది లేదని మాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రాంప్రసాద్ హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల శిల్పకళా వేదికలో జరిగిన మాదిగ ఉద్యోగుల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి ఎ.లక్ష్మణ్‌కుమార్ చేసిన వ్యాఖ్యలు వారు మాదిగలకే ప్రాతినిధ్యం వహిస్తున్న విధంగా ఉన్నాయని ఆరోపించారు. విద్యార్థులకు చరిత్రను బోధించాల్సిన ప్రొఫెసర్ కాశీం చరిత్రను వక్రీకరించుకుంటూ రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ చరిత్రను కనుమరుగు చేసే కుట్రను మానుకోవాలని హెచ్చరించారు. అంబేద్కర్‌తో ప్రత్యక్షంగా సంబంధం ఉన్న చారిత్రాత్మక నింబోలిఅడ్డలోని హాస్టల్ పేరును 'అంబేద్కర్ స్మారక భవన్'గా మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హాస్టల్‌కు బాబూ జగ్జీవన్‌రామ్‌కు అసలు ఏలాంటి సంబంధంలేదని, కాని బాబుజగ్జీవన్‌రామ్ స్మారక భవన్‌గా మార్చుడమంటే అంబేద్కర్ చరత్రను అవమానించమేనని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ప్రచారం చేసి బిజెపికి ఓట్లు వేయమని ప్రచారం చేసిన మాదిగల మెప్పు పొందేందుకు పెద్దలు ప్రకటనలు చేయడం సిగ్గుచేటని ఆయన నిశితంగా విమర్శించారు. ఈ సమావేశంలో డా.చైతన్య, సల్ల నిర్సింగ్‌రావు, గునక ప్రభాకర్, తలారి శ్రీనివాస్, అంజలిదేవి తదితరులు పాల్గొన్నారు.

13న బిసిల అఖిలపక్ష ప్రజాప్రతినిధుల సమావేశం

టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్‌కు వినతి

టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన వేముల రామకృష్ణ

హైదరాబాద్, మార్చి 8 (ప్రభాతవార్త) : బీసీల హక్కుల సాధన కోసం ఈనెల 13వ తేదీన నిర్వహించ తలపెట్టిన "అఖిలపక్ష ప్రజాప్రతినిధుల సమావేశం" పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ను విద్యార్థి జేఏసీ చైర్మన్ వేముల రామకృష్ణ ఆధ్వర్యంలోని ఆదివారం జరిగింది. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆవిష్కరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ తరహాలోనే బీసీలకు చట్టబద్ధమైన సబ్ ప్లాన్ అమలు చేయాలి, బీసీలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు బీసీ అత్యాచారాల నిరోధక చట్టం తీసుకురావాలి, స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలి, రాష్ట్ర బడ్జెట్‌లో బీసీల సంక్షేమం కోసం రూ. 50 వేల కోట్లు కేటాయించాలి, ఈ సందర్భంగా వేముల రామకృష్ణ మాట్లాడుతూ, బీసీల సామాజిక, రాజకీయ ఎదుగుదలకు ఈ డిమాండ్లు అత్యంత కీలకమని, ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు బీసీ సంఘాల నాయకులు, విద్యార్థి ప్రతినిధులు పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యమే కుటుంబానికి శ్రీరామరక్ష

చిక్కడపల్లి, మార్చి 8 (ప్రభాతవార్త) : మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించినప్పుడే కుటుంబం మొత్తం ఆరోగ్యంగా, ఆనందంగా ఉంటుందని ప్రముఖ వైద్యురాలు, సీనియర్ కన్సల్టెంట్ గైనకాలజిస్ట్ డాక్టర్ హరిప్రియా వేదాంతం పేర్కొన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కులో వాకర్స్‌క్లబ్ అఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్షుడు మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళల ఆరోగ్యంపై సదస్సు జరిగింది. విశిష్ట అతిథిగా రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్‌యాదవ్ పాల్గొన్నారు. డాక్టర్ హరిప్రియ వేదాంతం మాట్లాడుతూ నిత్యం వ్యాయామం చేయడం వల్ల మహిళల్లో వచ్చే హార్మోన్ల అసమతుల్యత, ఒత్తిడి వంటి సమస్యలను అధిగమించవచ్చని సూచించారు. రోజువారీ జీవితంలో ఎదురయ్యే ఆరోగ్య సమస్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు కుటుంబ శ్రేయస్సులో మహిళల పాత్ర గురించి ఆమె కూలంకషంగా వివరించారు.అనంతరం మహిళా వాకర్స్‌తో డాక్టర్ ముఖాముఖి నిర్వహించారు. పలువురు మహిళలు తమ ఆరోగ్య సమస్యలను వివరించగా, ఆమె తగిన సూచనలు, సలహాలు ఇచ్చి వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ నాయకులు, పిపిలు పాల్గొన్నారు.

జహంగీరాబాద్ వద్ద గ్యాస్ సిలిండర్‌తో నిరసన తెలుపుతున్న సీపీఎం నేతలు

పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని సిపిఎం నిరసన

చాంద్రాయణగుట్ట, మార్చి 8, ప్రభాతవార్త : కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత పేదలపై భారం మోపటం సాధారణమైందని సీపీఎం చాంద్రాయణగుట్ట జోన్ కార్యదర్శి ఎస్.కిషన్ ఆరోపించారు. ఆదివారం బండ్లగూడ జహంగీరాబాద్ చౌరస్తాలో పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని గ్యాస్ సిలిండర్‌తో నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ ఇప్పటికే పెరిగిన ధరలతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు సతమవుతున్నారన్నారు. అలాంటి సమయంలో ఎన్డీయే ప్రభుత్వం ప్రజలపై మరో పిడుగు వేసిందని విమర్శించారు. యుద్ధం పేరుతో కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్‌పై రూ.60, కమర్షియల్ గ్యాస్‌పై రూ. 115 ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీజేపీ తగిన మూల్యం చెలించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. పెంచిన ధరలను తగ్గించకపోతే ప్రజలతో కలిసి ఆందోళనకు దిగుతామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎం.డి.గౌస్, మోహన్, శ్రీను, రవి, ఇస్మాయిల్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

చిక్కడపల్లి, మార్చి 8 (ప్రభాతవార్త): ప్రముఖ జ్యోతిష్య శాస్త్రవేత్త, కల్యాణానంద పీఠం అధిపతి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, బ్రహ్మశ్రీ డాక్టర్ పులిగడ్డ హనుమంతరాయ శర్మ రూపొందించిన 2026 శ్రీ పరాభవఖి నామ సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం జరిగింది. భక్తి, ఆధ్యాత్మికత ఖచ్చితమైన తిథి, నక్షత్ర గణితంతో కూడిన ఈ క్యాలెండర్ సామాన్య భక్తులకు, పండితులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. దృక్ సిద్ధాంతం ప్రకారం పండుగలు, పర్వదినాలు, గ్రహణాల వివరాలను పొందుపరిచారు.కల్యాణానంద పీఠం ఆధ్వర్యంలో ప్రతి ఏటా లోక కళ్యాణం కోసం జ్యోతిష్య మార్గదర్శకాలను హనుమంతరాయ శర్మ అందిస్తున్నారు. వివాహాది శుభ ముహూర్తాలు, వర్జం, దుర్ముహూర్తం, రాశిఫలాలను సరళమైన తెలుగులో వివరించారు. భారతీయ సనాతన ధర్మం ప్రకారం కాల గణన అనేది మానవ జీవనశైలిని ప్రభావితం చేస్తుందన్నారు. రాబోయే పరాభవ నామ సంవత్సరంలో ప్రజలందరికీ శుభం కలగాలని ఈ క్యాలెండర్‌ను రూపొందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక వేత్తలు, పీఠం ప్రతినిధులు, ప్రముఖులు పాల్గొని హనుమంతరాయ శర్మ గారి కృషిని కొనియాడారు. ఈ క్యాలెండర్ త్వరలోనే అన్ని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రాల్లో అందుబాటులోకి రానుంది.

మహిళా పోలీసు సిబ్బందికి సన్మానం

జీడిమెట్ల, మార్చి 8, ప్రభాతవార్త : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సూరారం పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ సిబ్బందిని ఘనంగా సన్మానించి, సమాజ శ్రేయస్సు కోసం వారు అందిస్తున్న సేవలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూరారం పోలీస్ స్టేషన్ సీఐ సుధీర్ కృష్ణ మహిళా పోలీసులను శాలువాలు కప్పి సన్మానించి, బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా సీఐ సుధీర్ కృష్ణ మాట్లాడుతూ పోలీస్ విభాగంలో మహిళా సిబ్బంది సేవలు ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

మహిళా పోలీస్ సిబ్బందిని సన్మానిస్తున్న సీఐ సుధీర్ కృష్ణ

'బంగారు తెలంగాణ పార్టీ ఆవిర్భావం

మాట్లాడుతున్న అమానుల్లాఖాన్

సైఫాబాద్, మార్చి 8 ప్రభాతవార్త: 'షరాబ్, హెల్మెట్ హటావో-తెలంగాణ బచావో' అనే నినాదంతో కొత్త రాజకీయ పార్టీ 'బంగారు తెలంగాణ పార్టీ' అవిర్భావం ఆదివారం హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో జరిగింది. ఈ సందర్భంగా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు మొహ్మద్ అమానుల్లాఖాన్ మాట్లాడుతూ రాష్ట్రంలో సంపూర్ణ మద్యపాన నిషేదాన్ని అమలు చేయాలని, హెల్మెట్‌ను ఎత్తివేయాలనే అనే నినాదంతో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తారని చెప్పారు. రోడ్డు ప్రమా దాలు, నేరాలు, మహిళలపై అత్యాచారాలు, హత్యలు నివారణకు మద్యపాన నిషేదమే మార్గ మని చెప్పారు.గతంలో ముఖ్యమంత్రులుగా పని చేసిన ఎన్.టి.రామారావు సంపూర్ణ మద్యపాన నిషే దాన్ని అమలు చేశారని, అలాగే మర్రి చెన్నారెడ్డి హెల్మెట్ వాడకాన్ని రద్దు చేస్తూ మొదటి సంతకం చేశారని ఆయన గుర్తుచేశారు. మా పార్టీ హామీలలో అన్ని రాజకీయ పార్టీలకు ఓటమి తప్పదని జోస్యం చెప్పారు. హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే వేల సంఖ్యలో పోలీసులు ఈ-చాలాన్ల కేసులు పెడుతున్నారని, మోటారు సైకిల్ వెనుక కూర్చున్న వారు హెల్మెట్ ధరించకపోతే చలానాలు వేస్తున్నారని, మరోకవైపు డ్రంక్ అండ్ డ్రైవ్ పేరిట వేల రూపాయలు వసూలు చేస్తున్నారని, అంతేకాకుండా జైలుకు పంపుతున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రభుత్వం తక్షణమే సంపూర్ణ మద్యపాన నిషేదాన్ని, హెల్మెట్‌ను రద్దు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు ముస్తాఖ్ సిద్దికి, నస్రిన్ ఫాతిమా, జాఫర్ యామాని తదితరులు పాల్గొన్నారు.

షటిల్ కోర్టును ప్రారంభిస్తున్న ఎంపీ అనిల్ కుమార్, ఎమ్మెల్యే గోపాల్

బాగ్‌లింగంపల్లిలో షటిల్‌కోర్టు ప్రారంభం

చిక్కడపల్లి మార్చి 8(ప్రభాతవార్త) : షటిల్ ఆడడం యువతకే కాకుండా మధ్య వయసు, వయసు పైబడిన వారికి ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమని రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్‌యాదవ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కు లో నూతనంగా ఏర్పాటు చేసిన షటిల్ కోర్టును వాకర్స్‌తో కలిసి ప్రారం భించి ప్రసంగించారు. షటిల్ వంటి ఆటలు వేగం, దృష్టి, శారీరక సామర్థ్యం పెంచడంలో, రక్తప్రవాహం మెరుగుపరచడంలో, కండర శక్తిని పెంపొందించడంలో ఎంతో ఉపయోగపడతాయి.ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్షుడు మనోహర్ రెడ్డి, బి ఆర్ ఎస్ యువనేత ముఠా జయసింహ, కళ్యాణ్ నాయక్, నవీన్ నాయక్, నాగభూషణ్, శ్రీనివాస్ రెడ్డి, అంజి యాదవ్, నిరంజన్ రెడ్డి, నిమ్మ రాజశేఖర్, మాజీ కార్పొరేటర్ కల్పన యాదవ్, దామోదర్ రెడ్డి, ప్రభాకర్ ,లోకేష్ యాదవ్, . వివేక్ ,మురళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై హింస అరికట్టాలి

చిక్కడపల్లి మార్చి 8 (ప్రభాతవార్త) : సమాజ నిర్మాణంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ ఇప్పటికీ వివక్ష, హింస, అసమానతలను ఎదుర్కొంటున్న పరిస్థితి కొనసాగుతుందని సర్వజన వికాస్ మంచ్ సంస్థ అధ్యక్షుడు పార్నంది అనిల్‌కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు.ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్ర వద్ద జరిగిన సమావేశంలో అనిల్ కుమార్ మాట్లాడారు. ముఖ్యంగా దళిత మహిళలు కుల వివక్షతో పాటు లైంగిక హింసకు గురవుతుండగా, ఆదివాసీ మహిళలు భూమి, అడవి మరియు సహజ వనరుల హక్కుల విషయంలో అన్యాయాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. అత్యంత వెనుకబడిన వర్గాలకు చెందిన మహిళలు విద్య, ఉపాధి, ఆర్థిక అవకాశాలలో ఇంకా తీవ్ర వెనుకబాటు తనాన్ని ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మహిళలపై హింసను అరికట్టడానికి ఎస్సీ, ఎస్టీ అఘాయిత్యాల నిరోధక చట్టం-19 89, అటవీ హక్కుల చట్టం-2006, పేసా చట్టం-1996 వంటి చట్టాలను కఠినంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని వారు సూచించారు. మహిళల భద్రత, భూమి హక్కులు, విద్య, ఆరోగ్యం మరియు ఉపాధి అవకాశాలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని సర్వజన్ వికాస్ మంచ్ డిమాండ్ చేసింది.

చిక్కడపల్లి వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి

చిక్కడపల్లి, మార్చి 8(ప్రభాతవార్త) : తెలంగాణ రాష్ట్ర అడ్వకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి ఆదివారం చిక్కడపల్లిలోని శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆయనకు అర్చకులు, అధికారులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేసి, ఆశీర్వచనం గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక వంశీయులు జి.శ్రీనాథ్‌గౌడ్, అసిస్టెంట్ కమిషనర్ కె.రామాంజనేయులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయం విశిష్టతను, చరిత్రను అడిగి తెలుసుకున్నారు.

కళకళలాడే సమాజాన్ని కోరుకున్న సంత్ రవిదాస్

బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు క్రాంతికిరణ్

సంత్ రవిదాస్ జయంతి వేడుకల్లో పాల్గొన్న క్రాంతి కిరణ్

నిజాంపేట్, మార్చి 8, ప్రభాతవార్త : 14వ శతాబ్దంలోనే సమాజంలో కుల తారతమ్యం లేని, ఆనందం సంతోషం కలిగిన సమాజాన్ని సద్గురు సంత్ రవిదాస్ మహారాజ్ కోరుకున్నారని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు క్రాంతి కిరణ్ పునరుద్ఘాటించారు. ఆదివారం ఎల్లమ్మబండలోని సంత్ రవిదాస్ దేవాలయంలో 649 జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంతికిరణ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రాంతి కిరణ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సబ్ కా సాద్ సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ అనే నినాదం సంత రవిదాస్ భావజాలం, జీవిత విధానం నుంచి పుట్టిందేనని తెలిపారు. అనంతరం కమిటీ సభ్యులు కాంతి కిరణ్ తదితర బిజెపి నాయకులను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కారుణ్య వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో 300 మంది ప్రజలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయ కులు, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ దాసి నాగరాజు, బిజెపి పార్లమెంట్ కో కన్వీనర్ డాక్టర్ ఎం ఆర్ ఎస్ రాజు, సీనియర్ నాయకులు కె.సుబ్బారావు, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్, మొచి సమాజ నాయకులు వాగ్మారే, సంజయ్, ప్రకాష్, వెంకట్, ఎన్టీఆర్ నగర్ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఝూన్సీలక్ష్మీబాయి నారీ శక్తి పురస్కారాల ప్రదానం

చిక్కడపల్లి మార్చి 8 (ప్రభాతవార్త) : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంద ర్భంగా ఆదివారం చిక్కడపల్లి త్యాగరాయగానసభలో కళారత్న, కళాసామ్రాట్ డాక్టర్ పాతూరి రంగారావు ఆధ్వర్యంలో కళా దర్బార్ ఆధ్వర్యంలో ఖిఝూన్సీ లక్ష్మీ ్మబాయి నారీ శక్తిఖి పురస్కారాల ప్రధానోత్సవ సభ జరిగింది. సమాజంలోని వివిధ రంగాల్లో విశేషప్రతిభ కనబరిచిన మహిళామణులకు ఝూన్సీ లక్ష్మీ ్మబాయి నారీ శక్తి పురస్కా రాలను ప్రదానం చేశారు. ముప్పా గ్రూప్ అధినేత ఎం. వెంకయ్య చౌదరి, ప్రముఖ పాత్రికేయులు మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు. సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర వెలకట్టలేనిదని, ఝూన్సీ లక్ష్మీ ్మబాయి స్ఫూర్తితో నేటి మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతుండటం అభినందనీయమని కొనియాడారు.

నోటీస్

తేది: 08.03.2026
శ్రీ మహమ్మద్ తౌఫీక్
ఇ.నెం.: 501205, డిటి-1,
ఎంఆర్ఎఫ్ లిమిటెడ్, మెదక్ ప్లాంట్ R/o. ఇం.నం. 3-8-35/24 ఫయాజ్‌నగర్, దర్గా దగ్గర, మోమిన్‌పేట రోడ్, సదాశివపేట, జిల్లా: సంగారెడ్డి-502291, రాష్ట్రం : తెలంగాణ.

విషయం : ఈఓ యొక్క ఫైండింగ్స్ రిపోర్టుపై అభ్యంతరానికి పిలుపు రిఫరెన్స్ :
(1) ఎంక్వైరీ రిపోర్ట్ తేది 26-02-2026.
(2) మా నోటీస్ తేది: 04.03.2026 స్పీడ్ పోస్ట్ ద్వారా.

డొమెస్టిక్ ఎంక్వైరీ నిర్వర్తించటానికి యాజమాన్యం యొక్క నిర్ణయ ఫలితంగా, ఎంక్వైరీ అధికారి నిర్వర్తించి యాజమాన్యానికి తమ ఫైండింగ్స్‌ని అందచేసారు. ఎంక్వైరీ సందర్భంలో మీకు, మీ కేసును సమర్థించు కోవటానికి మీకు నిష్పక్షపాతమైన మరియు సహేతుకమైన అవకాశంలు ఇవ్వబడినట్లు యాజమాన్యం నిర్ధారించింది. మరియు దానిని మీరు ఉపయోగించు కోవడమైనది.
మీ దోషారోపణలు రుజువు అయ్యే నిర్ధారణలను, ఎంక్వైరీ అధికారి దాఖలు చేసారు. ఆ ఫైండింగ్స్‌ని శ్రద్ధగా పరిశీలించిన తర్వాత మాకు ఎంక్వైరీ అధికారి సహజన్యాయ సూత్రాలకు అనుగుణంగా, నిక్కచ్చిగా ఎంక్వైరీ నిర్వర్తించారని మేము, నిర్ధారించడమైనది. అందువలన యాజమాన్యం వాటితో ఏకీభవిస్తోంది. మేము మీ రిఫరెన్స్ కోసం ఫైండింగ్స్ యొక్క కాపీని జతపరచడమైనది.
04.03.2026 తేదీగల స్పీడ్ పోస్ట్ ద్వారా మీ శాశ్వత నివాసిత చిరునామాకు పంపబడిన నోటీస్ "చిరునామాదారుడు సూచనలు చేయకుండా విడిచి వెళ్లారు అనే పోస్టల్ రిమార్క్స్‌లతో డెలివరీ చేయకుండా తిరిగి వచ్చింది. అందువలన, ఎంక్వైరీ అధికారి యొక్క ఫైండింగ్స్ పై యాజమాన్యం ఎందుకు అంగీకరించకూడదో వివరిస్తూ ఈ ప్రకటన ప్రచురణ యొక్క తేదీ నుండి 72 గంటల లోపుగా, మీకు మీ అభ్యంతరాలు ఉంటే దాఖలు చేయవలసి ఉంది. విఫలమైతే, ఫైండింగ్స్‌పై ఆఫర్ చేయడానికి వివరణ/ అభ్యంతరం, ఏమీ మీకు లేదని భావించబడి, మీరు వాటిని అంగీకరించినట్లుగా, భావించబడుతుంది. మరియు ఆ ప్రకారం యాజమాన్యం తదుపరి చర్యకు ఉపక్రమిస్తుంది.

ఎంఆర్ఎఫ్ లిమిటెడ్ కొరకు
సం/-, టి.వి. సుధాకర్
సీనియర్ ప్రొడక్షన్ మేనేజర్

కేక్ కట్ చేసి మహిళ దినోత్సవం జరుపుకుంటున్న దృశ్యం

మహిళల శక్తి సమాజ ప్రగతికి పునాది

గుమ్మడిదల, మార్చి 8, ప్రభాతవార్త: గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య గోవర్ధన్ రెడ్డి అధ్యక్షత వహించగా, మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, కమిషనర్ దశరథ్, మహిళా కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా కేక్ కట్ చేసి మహిళా దినోత్సవాన్ని ఆనందంగా జరుపుకున్నారు. అనంతరం మహిళా ప్రజాప్రతినిధులు, ఉద్యోగులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. వైస్ చైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. కుటుంబ వ్యవస్థను బలోపేతం చేయడంలోనే కాకుండా ప్రజా పరిపాలన, విద్య, ఉపాధి, సేవా రంగాల్లో కూడా మహిళలు ముందంజలో నిలుస్తున్నారని తెలిపారు.

మద్దతు కాదు, సమానత్వం కావాలి

గీతం అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో స్పష్టీకరించిన వక్తలు

పటాన్ చెరు, మార్చి 8, ప్రభాతవార్త :మహిళలు సమాజ మద్దతును కాక, పురుషులతో పాటు సమానత్వాన్ని కోరుకుంటున్నట్టు గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం, హైదరాబాదులో శనివారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో వక్తలు స్పష్టీకరించారు. 'లాభం కోసం ఇవ్వండి (గివ్ టు గెయిన్) అనే ఇతివృత్తంతో గీతం మహిళా సాధికారత సెల్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్యానెల్ చర్చ జరిగింది. ఇందులో వింగ్ కమాండర్లు దుండిగల్ ఎయిర్ ఫోర్స్ యూనిట్ నుంచి స్నేహ సింగ్, బేగంపేట ఎయిర్ ఫోర్స్ యూనిట్ నుంచి సహీనా ఖాన్, అరియటిస్ వ్యవస్థాపకురాలు పరిమళ అలమూరి, గీతం పూర్వ విద్యార్థినిమెర్స్క్ ఇంజనీరింగ్ మేనేజర్ చావలి సుమన వంటి ప్రముఖ వక్తలు పాల్గొన్నారు. చర్చ సందర్భంగా, వింగ్ కమాండర్ స్నేహ సింగ్ మాట్లాడుతూ.. మహిళలు తమను సమానంగా చూడాలని, వారి ఆకాంక్షలను నమ్మకంగా కొనసాగించాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. వైమానిక దళంలో చేరాలనే తన నిర్ణయం దృఢ సంకల్పం నుంచి వచ్చిందే తప్ప, ఏదో అవకాశం వచ్చిందని కాదన్నారు. తన కెరీర్ లో లింగ వివక్షను ఎదుర్కొన లేదని, వృత్తిపరంగా తాను రాణించడానికి ఎందరో పురుష మార్గదర్శులు సహకరించినట్టు సుమన తెలిపారు. సాయుధ దళాలలో విజయం సమష్టి కృషి, వృత్తి నైపుణ్యం మీద ఆధారపడి ఉంటాయని, అక్కడి బాధ్యతలు లింగభేదాలను చూడవని వింగ్ కమాండ్ సహీనా ఖాన్ చెప్పారు. విషయ నైపుణ్యం యొక్క ప్రాముఖ్యతను పరిమళ నొక్కి చెబుతూ, జ్ఞానంపై పట్టు గౌరవం, గుర్తింపును పొందుతాయన్నారు.

జ్ఞాపికను అందిస్తున్న దృశ్యం

ఈ సందర్భంగా గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు మాట్లాడుతూ.. గీతం నాయకత్వ పాత్రలలో మహిళలకు పెరుగుతున్న ప్రాధాన్యాన్ని గణాంకాలతో సహా వివరించారు. ఈ కార్యక్రమం మహిళా సాధికారత కమిటీ అధ్యక్షురాలు, సీఎస్ఈ ప్రొఫెసర్ డాక్టర్ ప్రీతి పర్వేకర్ పర్యవేక్షణలో నిర్వహించారు. తెలంగాణ ముఖ్యమంత్రి కప్ పికిల్ బాల్ పోటీలలో మూడు బంగారు పతకాలు గెలుచుకున్న బీఆర్క్ తొలి ఏడాది విద్యార్థిని ఆశ్రిత రాజును సత్కరించారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

బెజ్జంకి/నంగునూర్, మార్చి 8,ప్రభాతవార్త :
బెజ్జంకి మండల పరిధిలోని దాచారం గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సర్పంచ్ బైరా మానస రాజేందర్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మానస రాజేందర్ మహిళల ఆరోగ్యం, హక్కులు, మహిళా సాధికారతపై అవగాహన కల్పించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించి సమాజానికి ఆదర్శంగా నిలువాలన్నారు. గ్రామంలోని మహిళా ఉద్యోగులను, వార్డు సభ్యులను సర్పంచ్ చేతుల మీదుగా శాలువాలతో ఘనంగా సత్కారించారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, మహిళా వార్డు సభ్యులు, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.


దాచారంలో మహిళా ఉద్యోగులను సత్కారిస్తున్న దృశ్యం

మెగా వైద్య శిబిరంకు అపూర్వ స్పందన

మహిళా దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో పంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ కవ్వంపల్లి అశ్విని, పాలకవర్గం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి అపూర్వ స్పందన లభించింది. వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిబిరంలో డాక్టర్ సిరివేణి తిరుపతి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన వైద్యులు తిరుపతికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

నంగునూర్‌లో...

.మహిళా అంటే ఒక వ్యక్తి మాత్రమే కాదు ఒక శక్తి

మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినప్పుడే కుటుంబం బాగుపడుతుందని తద్వారా గ్రామాభివృద్ధికి తోడ్పడతారని డిఆర్‌డిఎ అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ సుధీర్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం మండల పరిధిలోని వెంకటాపూర్‌లో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళా అంటే ఒక వ్యక్తి మాత్రమే కాదు ఒక శక్తి అని కొనియాడారు. మహిళ అంటే తల్లి రూపంలో ప్రేమను పంచుతుందని గురువు రూపంలో జ్ఞానాన్ని అందిస్తుందన్నారు. ఒక నాయకురాలిగా సమాజాన్ని ముందుకు నడిపించే శక్తి మహిళకు ఉందన్నారు. మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం ఎస్ఐ వివేక్, సర్పంచ్ సంతోష్‌రెడ్డి, ఎపిఎం శ్రీనివాస్‌లతో కలిసి మహిళల ఉద్యోగులను శాలువాలతో ఘనంగా సత్కారించారు. కార్యక్రమంలో సీసీలు లింగం, శ్రీనివాస్, మల్లేశం, ప్రేమలత, వివోఎలు పద్మ, సుజాత,దేవిక,శైలజ, జ్యోతి,కవిత,మౌనిక, వివో ఓబీ ధనలక్ష్మీ, రేణుక, భవాని, స్వరూప, భాగ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

మహిళల సంక్షేమం, అభ్యున్నతికి

సిఎం రేవంత్‌రెడ్డి సర్కార్ కృతనిశ్చయంతో పని చేస్తుంది

సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అత్తు

సిద్దిపేట అర్బన్, మార్చి 8, ప్రభాతవార్త : మహిళల సంక్షేమం, అభ్యున్నతి కోసం సిఎం రేవంత్‌రెడ్డి సర్కార్ కృతనిశ్చయంతో పని చేస్తుందని సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేసి శాలువాలతో ఘనంగా సత్కారించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే సబ్సీడి గ్యాస్ సిలిండర్, వడ్డీలేని రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు.


మున్సిపల్ పారిశుద్ధ్య మహిళ కార్మికులకు చీరలు పంపిణీ చేస్తున్న అత్తు

సమాజ అభివృద్ధిలో మహిళలదే కీలక పాత్ర

-గజ్వేల్-ప్రజ్ఞాపూర్ డిపోలో ఘనంగా మహిళా దినోత్సవం

-మున్సిపల్ వైస్ చైర్మన్ కళ్యాణ్‌కార్ పద్మాబాయి

గజ్వేల్, మార్చి 8 (ప్రభాతవార్త):
గజ్వేల్-ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపోలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ పావన్ ఆధ్వర్యంలో వేడు కలు నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ కళ్యాణ్‌కార్ పద్మాబాయి నర్సింగరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా కళ్యాణ్‌కార్ పద్మాబాయి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందంజలో నిలుస్తూ పురుషులతో సమానంగా ప్రతి ఉద్యోగంలో రాణిస్తున్నారన్నారు.


మున్సిపల్ వైస్ చైర్మన్‌ను సన్మానిస్తున్న మహిళా కండక్టర్లు, డిపో మేనేజర్ పావన్

కొడిపల్లి పోలీస్ స్టేషన్‌లో ..

కౌడిపల్లి, మార్చి 8, ప్రభాతవార్త: అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురష్కారించుకోని ఆది వారం నాడు కౌడిపల్లి పోలీస్ స్టేషన్‌లో మహిళ దినోత్సవ వేడుకలను జిల్లా అదనపు ఎస్పీ ఎస్ మహేందర్, తూప్రాన్ డిఎస్పీ కిరణ్ కుమార్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కౌడిపల్లి స్టేషన్‌లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేసి, మహిళా కానిస్టెబుల్స్‌కు మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నేటి సమాజంలో పురుషులతో సమానంగా మహిళలకు సమాన హక్కులు కల్పిస్తూ, అన్ని రంగాల్లో ప్రధాన్యత ఇవ్వాల్సి అవసరం ఎంతో ఉందన్నారు. మహిళల మేధావులు ప్రతి రంగంలో తమదైన శైలిని ప్రదర్శించి అందరని ఆకట్టుకుంటున్నారని వారు తెలిపారు.

కౌడిపల్లి పోలీస్టేషన్‌లో డిఎస్పీ, ఎఎస్పీ లు

నారాయణఖేడ్ పట్టణంలో..

నారాయణఖేడ్, మార్చి 8 ప్రభాతవార్త : నారాయణఖేడ్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి , సబ్ కలెక్టర్ ఉమా హారతిలు పాల్గొని మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆసుపత్రి సిబ్బందిలోని మహిళలకు ప్రత్యేకంగా సన్మానాలు ప్రదానం చేసి, వారి అమరత్వ సేవలకు గౌరవం తెలియజేశారు. మహిళల సాధికారత, సేవా దృక్పథాన్ని ప్రశంసిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళా సంక్షేమ పథకాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, రుక్మిణి గోపాల్ రెడ్డి, షారుఖాన్,మహేష్ చౌహాన్, సుబుర్, సద్దాం, మున్సిపల్ కౌన్సిలర్లు, తాహెర్ అలీ, ముంతాజ్ సెట్, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మహిళామణులకు ఘనంగా సన్మానం

నర్సాపూర్ మార్చి 8, ప్రభాతవార్త.

మహిళల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి లు అన్నారు. ఆదివారం నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఇందిర మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించిన అనంతరం మహిళామణులకు శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

రెడ్డిపల్లి లో ఇందిర మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించిన దృశ్యం

విద్యార్థులు సృజనాత్మక పరిశోధనలను ప్రదర్శించడం అభినందనీయం

నర్సాపూర్ బీవీఆర్ఐటీలో ఆర్ అండ్ డి షోకేస్ కార్యక్రమం..

నర్సాపూర్ మార్చి 8, ప్రభాతవార్త.

నర్సాపూర్ సమీపంలోని బి వి ఆర్ ఐ టి ఇంజనీరింగ్ కళాశాలలో బీవీఆర్ఐటీ లోని రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్ అండ్ డి విభాగం ఆధ్వర్యంలో శనివారం ఇన్స్టిట్యూషన్, ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఐఐసీ) సహకారంతో ఆర్ అండ్ డి షోకేస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాలలోని వివిధ విభాగాలకు చెందిన 600కిపైగా విద్యార్థి బృందాలు పాల్గొని తమ సృజనాత్మక ప్రాజెక్టులు మరియు పరిశోధన ఆలోచనలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ సంగవరపు క్విక్ హీల్ టెక్నాలజీస్ సంస్థ చీఫ్ ప్రొడక్ట్ ఆఫీసర్ డాక్టర్ లలిత్ మోహన్ హాజరై విద్యార్థులతో పరస్పరం మట్లాడి వారి సృజనాత్మక ఆలోచనలను ప్రదర్శించడం పై వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్ సాంకేతిక నిపుణుల తయారీలో పరిశోధన,ఆవిష్కరణలు, పరిశ్రమ,విద్యాసంస్థల మధ్య సహకారం ఎంత ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబే లు పాల్గొని విద్యార్థులు పరిశోధన, ఆవిష్కరణలలో చురుకుగా పాల్గొనాలని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతఈ ఆర్ అండ్ డి షోకేస్ కార్యక్రమం శ్రీ విష్ణు విద్యా సంస్థల చైర్మన్ కె.వి విష్ణురాజు వైస్ చైర్మన్ ల మార్గదర్శకం ప్రోత్సాహంతోనే ఈ కళాశాలలో పరిశోధన ఆవిష్కరణ కార్యక్రమాలు అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులకు తమ పరిశోధనా ప్రతిభను ప్రదర్శించడానికి, కొత్త ఆలోచనలను పంచుకోవడానికి, పరిశ్రమ నిపుణుల నుండి విలువైన సూచనలు పొందడానికి ఒక మంచి వేదికగా నిలిచిందన్నారు ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగి విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ విభాగాధిపతి డాక్టర్ పిచ్చి రామస్వామి తో పాటు కళాశాల మేనేజర్ బాపిరాజు, ఏవో సురేష్, వివిధ విభాగాల అధిపతులు అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి

మున్సిపల్ చైర్మన్ మాచునూరి లక్ష్మీ రాజు యాదవ్

మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవ సంబరాలు

నర్సాపూర్ మార్చి 8, ప్రభాతవార్త.

మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని మున్సిపల్ చైర్మన్ మాచూనూరి లక్ష్మీ రాజు యాదవ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 99 రోజుల ప్రజా పాలన ,ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం నర్సాపూర్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ రాజు యాదవ్ మాట్లాడుతూ, పురుషులతో సమానంగా మహిళలు ఎదగాల్సిన అవసరం ఉందని అన్నారు. మహిళా సాధికారతకు తన వంతు కృషి చేస్తానని ఆమె తెలిపారు. అనంతరం కమిషనర్ శ్రీరామ్ చరణ్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో మంచి స్థానాల్లో ఉన్నత వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం మహిళలకు ఆటల పోటీలు నిర్వహించి సన్మానం చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మున్సిపల్ చైర్మన్ చేతుల మీదుగా జ్యూట్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నరసమ్మ, అఫ్రీన్, సరళ, ఎస్సై రంజిత్ రెడ్డి, స్వయం సహాయక బృందాల సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, ఆర్పీలు, పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.


నర్సాపూర్ మున్సిపల్ కార్యాలయంలో జరిగిన మహిళా దినోత్సవ ం సందర్భంగా మహిళలకు జ్యూట్ బ్యాగులను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ మాచునూరి లక్ష్మీ రాజు యాదవ్, కమీషనర్ శ్రీరాంచరణ్‌రెడ్డి తదితరులు

మహిళా సాధికారతతో సమాజ మార్పుకు కంకణ బద్దులు కావాలి

జడ్జి, న్యాయమూర్తి ఎం హేమలత

నర్సాపూర్ మార్చి 8, ప్రభాతవార్త.

మహిళ సాధికారతతో సమాజ మార్పుకు మహిళలు కంకణ బద్ధులు కావాలని నర్సాపూర్ మున్సిఫ్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి ఎం హేమలత అన్నారు .శనివారం నర్సాపూర్ పట్టణంలోని రైతు వేదికలో మండల్ లీగల్ సర్వీస్ కమిటీ, ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి న్యాయమూర్తి ఎం హేమలత ముఖ్యఅతిథిగా హాజరై ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమ్మ ఆది గురువు అని, మహిళలు అన్ని రంగాలలో రాణించాలని సూచించారు. మహిళలు అన్ని రంగాలలో ప్రాధాన్యతను కనపరిచి సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి స్ఫూర్తినివ్వాలని తెలియజేశారు, ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విశిష్ట అతిథిగా హాజరైన మెదక్ జిల్లా శిశు సంక్షేమ శాఖ డిడబ్ల్యుఓ హేమా భార్గవి మాట్లాడుతూ మహిళలు చట్టాల పైన సమాజం పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. సమాజంలో మహిళలకు గాని, గ్రామీణ ప్రాంత ప్రజలకు గాని, చట్టపరమైనటువంటి సమస్యలు తలెత్తినప్పుడు ఇతర సమస్యలు తలెత్తినప్పుడు సమస్యలు పరిష్కరించుకోవడం కోసం గొప్ప మనోధైర్యంతో ముందడుగు వేయాలని అన్నారు. .ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రామకృష్ణ, ప్రభుత్వ సహాయ న్యాయవాది శ్రీధర్ రెడ్డి ,లీగల్ సర్వీస్ న్యాయవాది సిహెచ్ సరూప రాణి, ఎన్జీవో కోఆర్డినేటర్ సునీత, ఐసిడిఎస్ సూపర్వైజర్ సరళ కుమారి, మోహత బేగం, జి సంతోష ,ఎన్ సుజాత ఏం సంతోష సుల్తానా బేగం ,వివిధ గ్రామాలకు చెందిన అంగన్వాడీ టీచర్లు, లీగల్ సర్వీస్ సిబ్బంది ఆంజనేయులు, అరుణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


నర్సాపూర్ లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతున్న న్యాయమూర్తి ఎం హేమలత తదితరులు

అచ్చంపేటలో మహిళా సంఘం భవనానికి భూమి పూజ

నర్సాపూర్ మార్చి 8, ప్రభాతవార్త.

నర్సాపూర్ మండల పరిధిలోని అచ్చంపేట గ్రామంలో నూతనంగా మంజూరైన మహిళా సంఘం భవన నిర్మా ణానికి శనివారం గ్రామ సర్పంచ్ నిరుడి తుల్చ మ్మ బిక్షపతి చేతిల మీదుగా భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ ఏ ఈ మల్లేశం, ఉప సర్పంచ్ నవీన్, వార్డు సభ్యులు ఆంజనేయులు ,ప్రవీణ్ ,భూమయ్య, వరమ్మ ,కార్యదర్శి శ్రీనివాస్ ,గ్రామస్తులు పాల్గొన్నారు.

అచ్చంపేట లోమహిళా సంఘం భవనానికి భూమి పూజ చేస్తున్న సర్పంచ్ నిరుడి తుల్చమ్మ బిక్షపతి తదితరులు

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ల పంపిణీ

నారాయణఖేడ్, మార్చి 8 ప్రభాతవార్త : లయన్స్ క్లబ్, మోడీ టీ వారి ఆధ్వర్యంలో చార్టర్ ప్రెసిడెంట్ డాక్టర్ సంజీవరెడ్డి, ఖేడ్ శాసనసభ్యులు మరియు లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాయి సంగమేశ్వర్‌లు మహిళా దినోత్సవ సందర్భంగా రెండు కుట్టు మిషన్లను నిరుపేద మహిళలకు ప్రోత్సాహకంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ రాజ్ కుమార్, డ్రిస్ట్రిక్ట్ చైర్మన్ చంద్రశేఖర్ ఆచార్య, మాజీ అధ్యక్షులు వెంకటరావు, రవి కుమార్, మహేష్ కుమార్, ట్రెజరర్ అబ్రార్ అహ్మద్, పిఆర్ఓ యూసుఫ్ లైన్స్ సభ్యులు పండరినాథ్ రావు, పాండురంగారెడ్డి, రమేష్, బక్షి శ్రీనివాస్ రావు, విజేందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రముఖ వ్యాపారస్తులు బౌగి వెంకటేశం, మోడీ టీ ఏరియా ఎగ్జిక్యూటివ్ ఆనంద్, ప్రముఖులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి.

దేశ సేవలో పురుషులతో సమానంగా మహిళలు పోటి పడుతున్నారు

తొగుట సిఐ లతిప్

కొండపాక, మార్చి 8, ప్రభాతవార్త

మహిళాలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నరని మహిళలులేకుండా ఈ సృష్టియే లేదని తొగుట సిఐ లతిప్ అన్నారు. అదివారం కుకునూరుపల్లి ఎస్సై పండుగ శ్రీనివాస్‌తో కలిసి మహిళ దినోత్సవం సందర్భంగా తొగుట సర్కిల్ పరిధిలోని కుకునూరుపల్లి, దౌల్తాబాద్, బేగంపేట, రాయపోల్ ఎస్సై మనసతోపాటు వివిధ పోలీస్ స్టేషన్‌లలో పని చేస్తున్న మహిళా పోలీసులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. మహిళాలు డాక్టర్లు, ఇంజనీర్లుగా, శాస్త్రావేత్తలుగా, రక్షణ రంగంలో సైతం సేవలందిస్తు దేశ సేవ కోసం మేము సైతం ఉంటు ముందుకు వస్తుండడం సంతోషకరమైన విషమన్నారు. స్త్రీయే సృష్టికి ములం అన్నారు. మహిళాలను గౌరవించడం మన దేశ సంప్రదాయమన్నారు.


మహిళా సిబ్బందిని శాలువాలతో సన్మానిస్తున్న సిఐ లతిప్

పోలీస్ శాఖలో మహిళల సేవలు అభినందనీయం

- ఎస్ఐ పాకాల లక్ష్మారెడ్డి

హుస్నాబాద్ రూరల్, మార్చి 8, ప్రభాతవార్త

పోలీస్ శాఖలో మహిళల సేవలు అభినందనీయం అని హుస్నాబాద్ ఎస్ఐ పాకాల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారంఅంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని హుస్నాబాద్ పోలీస్ స్టేషన్‌లో మహిళా సిబ్బందికి ప్రత్యేక సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మహిళా పోలీస్ సిబ్బందిని శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. అనంతరం మాట్లా డుతూ మహిళలు నేటి సమాజంలో ప్రతీ రంగంలోనూ తమ ప్రతిభను చాటుకుంటూ ముందుకు సాగుతు న్నారని, పోలీస్ శాఖలో కూడా మహిళలు ఎంతో కష్టపడి విధులు నిర్వహిస్తూ ప్రజలకు భద్రత కల్పించ డంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. సమాజంలో శాంతి భద్రతలు కాపాడడంలో మహిళా పోలీసుల సేవలు అభినందనీయమని అన్నారు. పోలీస్ విధులు చాలా బాధ్యతతో కూడుకున్నవని, కుటుంబ బాధ్యతలతో పాటు విధులను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్న మహిళా సిబ్బంది నిజంగా ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. మహిళలకు సమాజంలో గౌరవం, భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు.
ఈ సందర్భంగా మహిళా పోలీస్ సిబ్బంది కూడా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ, తమ విధులను మరింత నిబద్ధతతో కొనసాగిస్తామని పేర్కొన్నారు.

మహిళా పోలీసులను సత్కరిస్తున్న ఎస్ఐ లక్ష్మారెడ్డి

మహిళా సాధికారతకు సమాన హక్కులే మార్గం

మున్సిపల్ చైర్ పర్సన్ దండు లక్ష్మికొమురయ్య

హుస్నాబాద్ రూరల్, మార్చి 8, ప్రభాతవార్త

హుస్నాబాద్ పట్టణంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మై భారత్, సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ దండు లక్ష్మీ కొమురయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సాధికారత, సమాన హక్కుల కోసం అందరం కలిసి కృషి చేయాని పిలుపునిచ్చారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా సమాజ హిత కార్యక్రమాల్లో భాగస్వాములై అన్ని రంగాల్లో ముందుకు రావాలని, విద్య, ఉద్యోగం, రాజకీయాలు, క్రీడలు వంటి ప్రతి రంగంలో రాణిస్తూ సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పేర్కొన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా కస్తూర్బా గాంధీ విద్యాలయం ప్రత్యేక అధికారి రాగుల మమత యాదవ్‌ను వైస్ చైర్మెన్ చిత్తారి పద్మారవీందర్‌లతో కలిసి శాలువా, మెమెంటోతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలోజిల్లా యువజన క్రీడా అధికారి జంగాపల్లి వెంకట నరసయ్యసంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వలస సుభాష్‌లు మున్సిపల్ చైర్‌పర్సన్, మున్సిపల్ వైస్ చైర్మెన్‌లను చిత్తారి శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సావుల మంజుల, ఉపాధ్యాయులతో పాటు తదితరులు ఉన్నారు.


మున్సిపల్ చైర్‌పర్సన్‌తో పాటు కౌన్సిలర్, స్పెషల్ ఆఫీసర్‌లను సత్కరిస్తున్న దృశ్యం

మహిళలు స్వశక్తితో ముందుకు సాగాలి

-మున్సిపల్ చైర్మన్ చందన రవీందర్

గజ్వేల్ టౌన్, మార్చి 8 (ప్రభాతవార్త):

ధైర్యం, సంకల్పం, స్ఫూర్తికి ప్రతిరూపం మహిళ అని అలాంటి మహిళలు చైతన్యవంతులై అన్ని రంగాలలో రాణించాలని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ గంగిశెట్టి చందన రవీందర్, వైస్ చైర్మన్ కళ్యాణ్‌కార్ పద్మాబాయి నర్సింగరావులు పిలుపునిచ్చారు. ఆదివారం సేవా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు, జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ దేశబోయిని నర్సింహులు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని స్థానిక సత్యసాయి దేవాలయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లతో పాటు భరోసా కో-ఆర్డినేటర్ వినోద, ఉమెన్ పోలీస్ కానిస్టేబుల్ నవీన, అంగన్వాడీ శిరీష, ఆశా వర్కర్ పద్మ, శ్రీలతలను శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ్‌కార్ నర్సింగరావు, శివకుమార్, సాత్విక్, కుమార్, భాను తదితరులు పాల్గొన్నారు.

సేవా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళలను సన్మానిస్తున్న దృశ్యం

డిబిఎఫ్ ఆధ్వర్యంలో...

అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని ఆదివారం దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు, మహిళలు లలిత, కిష్టవ్వ, కళ్యాణి, రేణుక, సత్తవ్వ, హరిబాబు, మల్లేశం, రవి, స్వామి, లక్ష్మి, పోచవ్వ, రాజవ్వ తదితరులు పాల్గొన్నారు.

ఒరిస్సాలో మహిళా దినోత్సవం జరుపుకున్న తెలుగు మహిళలు

సదాశివపేట,మార్చి 8 (ప్రభాతవార్త):

ఒకప్పుడు ఇంటికి మాత్రమే పరిమితమయ్యే మహిళలు నేడు వాయు సేన లాంటి పెద్ద రంగాలలోనే కాక అనేక రంగాలలో మహిళ ఆధిపత్యం కొనసాగుతుందని బగిలి సావిత్రి అన్నారు. తీర్థయాత్రలకు గాను ఒరిస్సా రాష్ట్రం బయలుదేరామనిఆ రాష్ట్రంలోనే మా బృందంలోని మహిళలంతా కలిసి మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నామని అన్నారు. అన్ని రంగాలలో కూడా మహిళా ప్రాబల్యం పెరగడానికి ప్రభుత్వాలు కూడా సహకరిస్తున్నాయని వారు అన్నారు.మన దేశ ప్రథమ పౌరురాలుతో పాటు అనేక రాష్ట్రాలలో ముఖ్యమంత్రులు, గవర్నర్లు కూడా మహిళలే ఉండడం మహిళ లోకానికి గర్వకాండమని వారు అన్నారు. మా అభివృద్ధికి ప్రభుత్వాలతోపాటు మాకుటుంబాల అండదండలు కూడా ఎంతో ఉన్నాయని వారు అన్నారు. మా ఐక్యతను గుర్తించిన ప్రభుత్వాలు మహిళ గ్రూపులను ఏర్పాటు చేసి వ్యాపార చేసుకోవడానికి జాతీయ బ్యాంకులు నుండి రుణాలు ఇప్పిచ్చి మమ్మల్ని ఆర్థికంగా ఎదుగుదల చెందడానికి సహకరిస్తున్నారని వారు అన్నారు. ఈ సందర్భంగాఒరిస్సాలోని మహిళలకు కలిసి. ఒకరికి ఒకరు స్వీట్లు తినిపించుకుంటూ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సంబరాలను చంద్రకళ, పద్మమ్మ, సుశీల,కళావతి, శివలీల, అరుణ, సరస్వతి మొదలగు వారు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్న తెలంగాణ మహిళలు

మహిళలపై లైంగిక వేధింపులు చట్టపరంగా నేరం

డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ సౌజన్య

పటాన్ చెరు: మార్చి 8, ప్రభాతవార్త

జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ,మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో పటాన్ చెరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో పనిచేసే సిబ్బందికి పనిచేసే ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టం, పోష్ యాక్ట్ పై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. మహిళలకు సురక్షితమైన పని వాతావరణం కల్పించడం, సంబంధిత చట్టాలపై అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ సౌజన్య మాట్లాడుతూ.. మహిళలపై లైంగిక వేధింపులు చట్టపరంగా తీవ్రమైన నేరమని పేర్కొన్నారు. పనిచేసే ప్రదేశాలలో మహిళలకు భద్రత కల్పించడం ప్రతి సంస్థ బాధ్యత అని ఆమె తెలిపారు. పోష్ యాక్ట్ అమలులో భాగంగా ప్రతి కార్యాలయంలో అంతర్గత ఫిర్యాదు కమిటీ ఉండాలని, అలాగే పాక్సో యాక్ట్ ద్వారా బాలలపై జరిగే లైంగిక నేరాలకు కఠినమైన శిక్షలు విధించబడుతున్నాయని వివరించారు. డొమెస్టిక్ వైలెన్స్ యాక్ట్ ద్వారా కుటుంబంలో మహిళలు ఎదుర్కొనే హింసకు చట్టపరమైన రక్షణ లభిస్తుందని తెలిపారు. ఇటీవలి కాలంలో సోషల్ మీడియా వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ వేధింపులు, ఆన్‌లైన్ మోసాలు వంటి సమస్యల నుండి మహిళలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎలాంటి అన్యాయం జరిగినా మహిళలు భయపడకుండా చట్టపరమైన సహాయం పొందాలని, జిల్లా న్యాయ సేవా సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉందని ఆమె పేర్కొన్నారు. మహిళలు తమ హక్కులపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా సమాజంలో మరింత ధైర్యంగా ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. అదేవిధంగా మహిళా, శిశు, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి లలిత కుమారి మాట్లాడుతూ.. పనిచేసే ప్రదేశాలలో మహిళలు ఎదుర్కొనే లైంగిక వేధింపులను నివారించడంలో పోష్ యాక్ట్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రతి కార్యాలయంలో తప్పనిసరిగా అంతర్గత ఫిర్యాదు కమిటీ ఏర్పాటు చేయాల్సిన అవసరం, లోకల్ కమిటీ పాత్ర, ఫిర్యాదు చేసే విధానం, అలాగే మహిళలు ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేయడానికి ఉపయోగపడే పోర్టల్ గురించి సవివరంగా వివరించారు. మహిళలు భయపడకుండా తమ హక్కుల కోసం ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు ఐసిడిఎస్ ప్రాజెక్టు సీడీపీవో జయరాం, మహిళా సాధికారత కేంద్రం జిల్లా సమన్వయకర్త పల్లవి, ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్లు, న్యాయ సేవా సంస్థ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో హెల్ప్ లైన్ నెంబర్స్, పోష్ ఆక్ట్ పోస్టర్స్ ఆవిష్కరించారు.


ప్లకార్డులు ప్రదర్శిస్తున్న దృశ్యం

ఘనంగా మహిళా దినోత్సవం

చిన్నశంకరంపేట,మార్చి 8,ప్రభాతవార్త:

మండలంలోని ఆయా గ్రామాల్లో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన చిన్నశంకరంపేటలో సర్పంచి కంజర్ల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆదివారం మహిళను ఘనంగా సన్మానించారు.

పోలీసు ఠాణాలో మహిళా దినోత్సవం

-మహిళా కానిస్టేబుల్‌ను సన్మానించిన ఎస్ఐ

అల్లాదుర్గం, మార్చి 8, ప్రభాతవార్త: మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని పోలీసు ఠాణాలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీసు ఠాణాలో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్‌లను ఎస్ఐ శంకర్ ఘనంగా సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



అల్లాదుర్గం పోలీసు ఠాణాలో మహిళా కానిస్టేబుల్‌ను సన్మానిస్తున్న ఎస్ఐ

హైదరాబాదులో రాజ్యసభ సభ్యులుగా నూతనంగా ఎన్నికైన నరేందర్ రెడ్డిని, కలిసిన నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి

నర్సాపూర్ మార్చి 8, ప్రభాతవార్త. తెలంగాణ రాష్ట్రం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున రాజ్యసభ సభ్యులుగా నూతనంగా ఎన్నికైన వై నరేందర్ రెడ్డిని శనివారం హైదరాబాదులోని ఆయన నివాసంలో, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



వార్షికోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి

వార్షికోత్సవ సభలో సిఐ రేణుక రెడ్డి

పెద్ద శంకరంపేట, మార్చి 8, ప్రభాతవార్త : విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి సాధన కోసం కష్టపడి పనిచేస్తేనే మంచి భవిష్యత్తు సాధ్యమవు తుందని అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి అన్నారు. ఆదివారం పెద్ద శంకరంపేట లోని సాయి చైతన్య ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలను అలవరచుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చూపిస్తున్న మార్గదర్శకత్వాన్ని పాటిస్తూ విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు. పట్టుదలతో చదువుకుని సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని ఆమె పిలుపునిచ్చారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువును కొనసాగిస్తూ తమ లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. తల్లితండ్రులు కూడా పిల్లలపై పర్యవేక్షణ ఉంచి మంచి మార్గంలో నడిపించాలని అన్నారు. విద్యార్థులలో దాగివున్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించిన బాధ్యత తల్లిదండ్రులు ఉపాధ్యాయులపై ఉందని పేర్కొన్నారు.

గాంధీ విగ్రహాలను ధ్వంసం చేసిన వారిపై

కఠిన చర్యలు తీసుకోవాలి

పెద్ద శంకరంపేట, మార్చి 8, ప్రభాతవార్త : జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహాలను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కందుకూరి రవీందర్. మండల యూత్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గ్నడ్డ మల్లేశం.. మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రమేష్‌లు ఆదివారం తెలిపారు. మెదక్ జిల్లా కేంద్రంతో పాటు తూప్రాన్‌లోని తాత పావనపల్లిలో గాంధీ విగ్రహం ధ్వంసం చేశారన్నారు. ప్రభుత్వం గాంధీవిగ్రహాలను ధ్వంసం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో ఆర్యవైశ్య సంఘం అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామన్నారు.

అంతర్గత కుట్రలపై విచారణ జరపాలి

బీఆర్ఎస్ యువ నేత ఆలేటి శ్రీనివాస్ రెడ్డి

గుమ్మడిదల, మార్చి 8, ప్రభాతవార్త : స్వంత పార్టీ నాయకులే బొంతపల్లి 16వ వార్డు అభ్యర్థిని ఓడించారని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆలేటి శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ లోపల కలుపు మొక్కలతో కొనసాగితే బిఆర్ఎస్ భవిష్యత్తులో మునిగిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కోవర్టులుగా పనిచేసే వారికి బిఆర్ఎస్ పార్టీలో స్థానం ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంత పల్లి వీరభద్రనగర్ కాలనీలో జరిగిన గత మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసిన శతన ఓటమికి స్వంత పార్టీ నాయకులే కారణమయ్యారని ఆయన ఆరో పించారు. ఈ మేరకు శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆలేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ, కొంతమంది కోవర్టులుగా వ్యవహరించి పార్టీ లోపలే కుట్రలు పన్నడంతోనే ఈ ఓటమి సంభవించిందని పేర్కొన్నారు. ఇంటి దొంగలే ఈ ఓటమికి ప్రధాన కారణం" అని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే పార్టీ నుంచి బహిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.



ఆలేటి శ్రీనివాస్ రెడ్డి

భయాన్ని వీడి పరీక్షలకు సిద్ధం కావాలి

సర్పంచ్ మల్లేశం..

పాపన్నపేట, మార్చి 8, ప్రభాతవార్త : భయాన్ని విడిచి పరీక్షలకు సిద్ధం కావాలని పాపన్నపేట మండలం నార్సింగి సర్పంచ్ మల్లేశం సూచించారు. ఆదివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామానికి చెందిన యువకులు గాండ్ల నాగరాజు, చెన్న వినోద్ ఆధ్వర్యంలో పదోతరగతి విద్యార్థులకు పెన్, పెన్సిల్, ఎరైజర్,షార్నర్, ప్యాడ్, స్కేలు పంపిణీ చేశారు. సుమారు 26మంది విద్యార్థులకు వీటిని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరీక్షల భయాన్ని విడిచి పరీక్షలకు సిద్ధం కావాలని చదువుతోనే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. త్వరలో జరిగే పది పరీక్షల్లో గ్రామస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తమ మార్కులు సాధించిన వారికి బహుమతులుసైతం అందజేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి ధారబోయిన మల్లేశం, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, గ్రామస్థులు, పాల్గొన్నారు.

రేణుక ఎల్లమ్మను దర్శించుకున్న డిఎస్‌పి

ఝరాసంగం, మార్చి 8, ప్రభాతవార్త: మండల పరిధిలోని కుప్పానగర్ గ్రామంలో కొనసాగుతున్న గ్రామ దేవత శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాల్లో ఆదివారం డిఎస్‌పి సైదా నాయక్ పాల్గొని ఆలయంలో అలయ అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా అమ్మవారికి కంకుమార్చన, ఒడి బియ్యం నింపడం తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న డిఎస్‌పి సైదా నాయక్‌ను ఆలయ కమిటి బాధ్యులు ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందచేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మునిపల్లి శివన్న పంతులు, యాదయ్య, గైబన్న, శివన్న తదితరులు పాల్గొన్నారు.



శ్రీ రేణుక ఎల్లమ్మను దర్శించుకుంటున్న డిఎస్‌పి సైదా నాయక్

హెచ్‌పివి వాక్సిన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

జహీరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త: పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో 14 ఏండ్ల వయసున్న ఆడి పిల్లలకు ఇచ్చే హెచ్‌పివి వాక్సిన్ కార్యక్రమాన్ని ఆదివారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సెర్వైకల్ క్యాన్సర్ నివారణ కొరకు హెచ్‌పివి వాక్సిన్‌ను అందిస్తున్నట్లు, అర్హులైన బాలికలు విధిగా టీకాలు వేయించుకోవాలన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా డాక్టర్, నర్సులను, సిబ్బందిని ఎమ్మెల్యే శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నామ రవికిరణ్, హోతి గ్రామ సర్పంచ్ మచ్చేందర్, జహీరాబాద్ మున్సిపల్ కౌన్సిలర్లు గౌస్ గోరి, జహీద్ అలీ, మహిపాల్ యాదవ్, జాకీర్, పట్టణ యూత్ అధ్యక్షులు కళ్లెం రవి, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు శివప్ప, నాయకులు విశ్వేశ్వర్, శివకుమార్ స్వామి, దశరథ్, హాశం, అలీం తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ప్యాడ్‌లు అందిస్తున్న సర్పంచ్ మల్లేశం

మిషన్ భగీరథ జలాలు స్వచ్ఛమైనవి

-ఎస్ఈ వెంకటరెడ్డి

ములుగు, మార్చి 8 (ప్రభాతవార్త): ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాల దృశ్య గోదావరి జలాలను వడకట్టి మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి అందిస్తూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని చేసిన భగీరథ ప్రయత్నాన్ని సద్వినియోగం చేసుకొని జలాలను వృధా చేయకుండా ఈ స్వచ్ఛమైన జలాలను త్రాగడానికి వాడుకోవాలని మిషన్ భగీరథ ఎస్ఈ వెంకటరెడ్డి పేర్కొన్నారు. హర్ ఘర్ జల్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆదివారం ములుగు మండల పరిధిలోని జప్తిసింగాయిపల్లి గ్రామంలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన జల జీవన్ మిషన్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ లక్ష్మి ఆధ్వర్యంలో మిషన్ భగీరథ జిల్లా అధికారులు ఇంటింటికి తిరిగి నీటి నాణ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామపంచాయతీ వద్ద సమావేశమై గ్రామస్తులచే జలార్పణ జల సంకల్పం జల ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఈలు నర్సింలు, శ్రీనివాస్, డీఈఈలు ప్రవీణ్‌కుమార్, రాజు, ఏఈఈ నందిని, ఉపసర్పంచ్ బాలకృష్ణారెడ్డి, మిషన్ భగీరథ సిబ్బంది, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

కోటి తలంబ్రాల దీక్ష కరపత్రాల ఆవిష్కరణ

వర్గల్, మార్చి 8 (ప్రభాతవార్త): మండల పరిధిలోని నెంటూర్ గ్రామంలో హనుమాన్ భజన మండలి ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీ మంగళవారం నిర్వహించనున్న 108 కలశాలతో కోటి తలంబ్రాల దీక్ష కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను హనుమాన్ దేవాలయంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ కోటి తలంబ్రాల దీక్ష కార్యక్రమంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, హనుమాన్ భజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నల్లపోచమ్మ దయతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

దోమడుగు బోనాల్లో వైభవంగా ప్రత్యేక పూజలు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

గుమ్మడిదల, మార్చి 8, ప్రభాతవార్త :
నల్లపోచమ్మ దయతో ప్రజల సుభిక్షంగా ఉండాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని దోమడుగు వార్డులో నల్ల పోచమ్మ బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధల నడుమ ఆలయ ప్రాంగణం సందడిగా మారింది. ఈ సందర్భంగా పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ పోచమ్మ దీవెనతో గుమ్మడిదల ప్రజలు పటాన్ చెరు ప్రజలు ఆయురారోగ్యాలతో, సంతోషసమృద్ధులతో జీవించాలని ఆకాంక్షి ంచారు. పురపాలక పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలోపురపాలక సంఘం వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య కౌన్సిలర్లు అభి శెట్టి రాజశేఖర్, రాజిరెడ్డి సోనీ శేఖర్ రెడ్డి, వరలక్ష్మి ్మ కృష్ణ, ప్రమీల సంజీవరెడ్డి, మాధవి సత్యనారాయణ, పద్మ వెంకట్రాంరెడ్డి అనంతారం మాజీ సర్పంచ్ దీపా నరేందర్ రెడ్డి, వెంకటేష్, మురళి, పద్మా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పేదలకు ఉచిత వైద్య శిబిరం అభినందనీయం

కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి.చంద్రారెడ్డి

జిన్నారం ,మార్చి 8, ప్రభాతవార్త : బొల్లారం డివిజన్ పరిధిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల నేపథ్యంలో ఆదివారం స్థానిక లక్ష్మీ ్మనగర్ కాలనీలో మా అంబి సేవా సమితి అధ్యక్షులు దిననాథ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శ్రీ వినాయక ఆసుపత్రి వైద్య బృందం చే నిర్వహించిన ఈ వైద్య శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వి.చంద్రారెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు. ో ఆయన మాట్లాడుతూ.... పారిశ్రామిక వాడలోని పేద ప్రజలకు ఉచితంగా కార్పొరేట్ వైద్య సేవలు శిబిరం ద్వారా అందించడం ఎంతో గొప్ప విషయం అన్నారు. శిబిరాన్ని ఏర్పాటు చేసిన మా అంభి మహిళా సేవా సమితి సభ్యులుతో పాటు వైద్య సేవలు అందించిన ఆసుపత్రి సిబ్బందిని అభినందించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత ఆరోగ్య శ్రద్ధ పాటించాలని సూచించారు. వైద్య శిబిరంలో వైద్య బృందం దాదాపు 300 మంది మహిళలకు ఉచిత వైద్య సేవలు అందించారు. శిబిరానికి మహిళల నుంచి విశేష స్పందన లభించింది. నిర్వాహకులు నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు నిహారిక రెడ్డి, గోపాలమ్మ,కార్మిక నాయకులు వరప్రసాద్ రెడ్డి, రాజ్ గోపాల్, రాజారాం, దుర్గవతి దేవి, ప్రమీలదేవి, పరంశీల, ఆశ, పునందేవి, లకన్ సింగ్, మహేందర్ రెడ్డి, ఉద్యానంద్, ధర్మేందేర్, శ్రవణ్, జితేందేర్ యాదవ్, ఉమాకాంత్, మా అంబి మహిళా సేవా సమితి సభ్యులు, కాలనీ మహిళలు, రోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వైద్య శిబిరంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు చంద్రారెడ్డి

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్

కొండపాక, మార్చి 8, ప్రభాతవార్త
మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ఆదివారం అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ అకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా డంప్ యార్డును అయన సందర్శించారు. తడి, పొడి చెత్తను వేరువేరుగా చేసి గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌కు ఇవ్వడం మంచి పద్ధతన్నారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. గ్రామస్తులకు పలు సూచనలు, సలహాలను ఇచ్చారు. గ్రామంలో జరుగుతున్న పనుల పట్ల అయన సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మిద్దె శివకుమార్, ఎంపిఓ మల్లికార్జున్‌రెడ్డి, కార్యదర్శి చక్రపాణి, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో నైపుణ్యం కలిగి ఉండాలి

కూం బాలకృష్ణారెడ్డి

కొండపాక, మార్చి 8, ప్రభాతవార్త
గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడకారులను ప్రోత్సహించడంతో ఎంతో మేలు జరుగుతుందని తూం బాలకృష్ణారెడ్డి అన్నారు. అదివారం ముద్దాపూర్‌లో అయన 50 మంది క్రీడకారులకు క్రీడ దుస్తులను అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ క్రీడలతో శరీరదారుద్యంతోపాటు మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. యువత చదువుతోపాటు క్రీడల్లోను నైపుణ్యం కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థులు, యువత సెల్ పోన్, టివిల మోజులోపడి క్రీడలకు దూరమవుతు అనేక అరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని తెలిపారు. ప్రస్తుతం మండల స్థాయిలో నిర్వహిస్తున్న టోర్నమెంట్‌లో క్రీడకారులను ప్రోత్సహించి ఉత్సహన్ని నింపుతు తన తంగ్రి తూం నరసిహ్మరెడ్డి జ్ఞాపకార్థం క్రీడ దుస్తులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ముద్దాపూర్ సర్పంచ్ తూం శ్రీకాంత్‌రెడ్డి, ఉప సర్పంచ్ రిప్పాల మహేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పిహెచ్‌సి ముందు బాధితుల ఆందోళన

సిర్గాపూర్, మార్చి 8, ప్రభాతవార్త: మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట శనివారం రాత్రి స్థానిక బాధితులు ఆందోళనకు దిగారు. రోడ్డు ప్రమాదంలో గాయాలకు గురై రాత్రి పూట అత్యవసరరంగా వైద్యం కోసం ఆసుపత్రికి చేరుకుంటే ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో లేక సరైన వైద్యం అందలేదని బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉండాల్సిన వైద్యులు విధుల్లో లేకపోవడంతో ఆసుపత్రి గేటుకు తాళాలు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

గజ్వేల్‌లో అడ్డా కూలీల మధ్య తీవ్ర ఘర్షణ

-స్థానిక, ఇతర రాష్ట్రాల కూలీల మధ్య వివాదం
-పోలీసుల జోక్యంతో సద్దుమనిగిన గొడవ

గజ్వేల్, మార్చి 8 (ప్రభాతవార్త):
గజ్వేల్ పట్టణంలో అడ్డా కూలీల మధ్య నెలకొన్న విభేదాల కారణంగా ఆదివారం ఉదయం స్థానిక కూలీలు, ఇతర రాష్ట్రాల కూలీల మధ్య గొడవలు జరిగాయి. పట్టణంలోని ఇందిరాపార్కు చౌరస్తా వద్ద ప్రతినిత్యం వివిధ రాష్ట్రాల నుండి వలస వచ్చిన కూలీలు కూలీ కొరకు అడ్డా వద్ద వేచివుంటారు. స్థానికంగా ఉన్న కూలీలు సైతం అక్కడే ఉంటూ కూలీపనికి వెళ్తారు. స్థానికంగా ఉండే కూలీలకు పని దొరకకపోయే సరికి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కూలీల వల్ల తమకు పని దొరకడంలేదని వారిపై కట్టెలతో దాడి చేశారు. గతకొంత కాలంగా పనుల కేటాయింపు విషయంలో స్థానిక కూలీలకు, ఇతర రాష్ట్రాల కూలీలకు చిన్నపాటి ఘర్షణలు సైతం అయ్యాయి. అవి చిలికి చిలికి తారాస్థాయికి వెళ్ళింది. ఆదివారం ఉదయం ఇరు వర్గాల మధ్య మాటల యుద్ధంతో పాటు ఘర్షణ వాతావరణం నెలకొనడంతో విషయం తెలుసుకున్న స్థానిక సిఐ రవికుమార్ తన సిబ్బందితో కలిసి ఇరువర్గాలను పోలీస్‌స్టేషన్‌కు తరలించి గొడవ సద్దుమణిగేలా చేశారు. గత రెండుమూడు నెలల క్రితం ఇతర రాష్ట్రాల నుండి మార్వాడీలు గజ్వేల్ పట్టణానికి వచ్చి పుట్టగొడుగుల్లా ప్రతి ఒక్క వ్యాపారం చేయడంతో పెద్దఎత్తున విశ్వకర్మ సంఘం నాయకులు నిరసన తెలిపినప్పటికీ సమస్యలను పరిష్కరించకముందే మరోసారి ఇతర రాష్ట్రాల వారికి, స్థానికంగా ఉన్న వారికి గొడవలు జరగడంతో ఇందిరాపార్కు వద్ద ఉన్న ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ సమస్యను పరిష్కరించి అందరికి సమన్యాయం జరిగేలా చూడాలని పలువురు అంటున్నారు.

ఇందిరాపార్కు వద్ద గొడవకు దిగుతున్న కూలీలు

16 వరకు బొంతపల్లి వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు

- 12న అగ్నిగుండం, 13న కళ్యాణోత్సవం, 14న రథోత్సవం
-భక్తుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక ఏర్పాట్లు
- చైర్మన్ ప్రతాప్ రెడ్డి, ఈవో శశిధర్ గుప్త

గుమ్మడిదల, మార్చి 8, ప్రభాతవార్త : గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి వీరన్నగూడెం వార్డులో ఉన్న శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయంలో జరగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధమైంది. మొదలై ఈ నెల 16వ తేదీ వరకు జరిగే ఈ మహోత్సవాల నేపథ్యంలో ఆలయ ప్రాంగణం విద్యుత్ అలంకరణలతో అందంగా ముస్తాబైంది. గ్రామం అంతటా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.బ్రహ్మోత్సవాల్లో భాగంగా మార్చి 12న అగ్నిగుండం ఉత్సవం, 13వ తేదీ ఉదయం 11.45 గంటలకు కళ్యాణోత్సవం, 14వ తేదీన రథోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు. రథోత్సవం రోజున స్వామివారి రథాన్ని గ్రామంలో ప్రదక్షి ణగా తీసుకెళ్తారు. వేలాది మంది భక్తులు వ్రతపాలనతో పాల్గొని స్వామివారి దర్శనం పొందుతారు. ఉత్సవాల కాలంలో ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, సేవలు, అలంకారాలు నిర్వహించనున్నారు. వందల సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ క్షేత్రం ప్రసిద్ధ శైవ పీఠాలలో ఒకటిగా గుర్తింపు పొందింది. స్థల పురాణం ప్రకారం దక్ష యజ్ఞం అనంతరం వీరభద్ర స్వామి అనుచరులు ఈ ప్రాంతానికి వచ్చినట్లు చెబుతారు. కాకతీయుల కాలంలో సరుకులతో ప్రయాణిస్తున్న వ్యాపారుల బండ్లు బొంతపల్లి ప్రాంతానికి రాగానే ముందుకు కదలకుండా ఆగిపోయాయని విశ్వాసం. ఆ రాత్రి స్వప్నంలో స్వామివారు దర్శనమిచ్చి సమీపంలోని పుట్టను తవ్వాలని సూచించడంతో, తెల్లవారుజామున మంబాపూర్ ప్రాంతంలోని సుగ్గట్టు వద్ద తవ్వగా స్వామివారి విగ్రహం లభించిందని చెబుతారు. ఆ విగ్రహాన్ని ప్రతిష్ఠించడంతో ఆలయం రూపుదిద్దుకుంది. కాలక్రమేణా ఆలయం చుట్టూ నివాసాలు ఏర్పడి పల్లెగా మారింది. స్వామివారి పేరుమీద చెరువును తవ్వించి వీరన్న చెరువుగా పేరు పెట్టారు. ఒకప్పుడు ఆలయం చుట్టూ బొంతల మాదిరిగా విస్తరించిన వృక్ష సముదాయం ఉండటంతో ఈ ప్రాంతానికి బొంతపల్లి అనే పేరు వచ్చిందని స్థానికులు చెబుతారు. ప్రతి సంవత్సరం జరిగే ఈ బ్రహ్మోత్సవాలకు తెలంగాణ నలుమూలలతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి కూడా భారీగా భక్తులు తరలివస్తారు. ఆలయం ప్రాంగణం భక్తులతో కిటకిటలాడుతుంది. ప్రసాదాల పంపిణీ, హారతులు, ప్రతాల కార్యక్రమాలతో భక్తి పరవశం నెలకొంటుంది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈవో శశిధర్ గుప్త పర్యవేక్షణలో తాగునీరు, క్యూలైన్లు, భద్రతా చర్యలు చేపట్టారు. ముఖ్యంగా అగ్నిగుండం, రథోత్సవం రోజుల్లో అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉండటంతో అదనపు నియంత్రణ చర్యలు అమలు చేయనున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలి

-కమిషనర్ వెంకటగోపాల్

గజ్వేల్ టౌన్, మార్చి 8 (ప్రభాతవార్త):
గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్ అన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో భాగంగా ఆదివారం ఇంటి పన్ను, నల్లా బిల్లులు, ట్రేడ్ లైసెన్స్ ఫీజుల వసూళ్ల కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంకటగోపాల్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని ప్రజలు, వ్యాపారస్తులు సకాలంలో పన్నులు చెల్లించాలని కోరారు. వందశాతం పన్నుల వసూళ్ల లక్ష్యంగా కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు.



వధూవరులను ఆశీర్వదించిన మంత్రి దామోదర

మునిపల్లి, ఫిబ్రవరి 8(ప్రభాతవార్త):
ఆదివారం జరిగిన మునిపల్లి మండలం కంకోల్‌కు చెందిన మాజీ జడ్పీటీసి సభ్యులు కొత్లాపురం శ్రీశైలంస్వామి సోదరుని కుమారుడి పెళ్లికి రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజర్సింహ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట
మండల పార్టీ అధ్యక్షుడు సతీష్‌కుమార్, మాజీ ఎంపిపి రాంరెడ్డి, మాజీ జడ్పీటీసి అసద్ పటేల్, మజీ ఎంపిటిసి పాండు, సర్పంచులు మమతనగేష్, బుధేరా సర్పంచ్ మల్లేష్, నాయకులు మసూద్‌పటేల్, నగేష్, సగమేశ్వర్ తదితరులు వున్నారు.

తడి, పొడి చెత్త సేకరణ పై అవగాహన

నార్సింగి, మార్చి 8, ప్రభాతవార్త : నార్సింగి మండలం జాప్తి శివనూర్ గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు తడి చెత్త పొడి చెత్తపై సర్పంచ్ నర్సింలు ఆధ్వర్యంలో ఆదివారం అవగాహనసదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నర్సింలు మాట్లాడుతూ తడి, పొడి చెత్తను వేర్వేరు బుట్టల్లో వేయాలని, చెత్త సేకరణ వాహనానికి మాత్రమే అందజేయాలని అన్నారు. గ్రామంలో పచ్చదనంతో, పరిశుభ్రంగా ఉంటే వ్యాధులు తగ్గుతాయిని తెలిపారు. పాడైపోయిన ఆహారపదార్థాలు, వంట చేసేటప్పుడు కట్ చేసిన మిగులు వ్యర్థాలు, కుళ్ళి పోయిన కూరగాయలు, పండ్లు లాంటి తడిచెత్త ఒక బుట్టలో, చిత్తు కాగితాలు, పాలప్యాకెట్స్, బాటిల్స్, షాంపూ బాటిల్స్, ఊడ్చిన దుమ్ము లాంటి పొడిచెత్త ఒక బుట్టలో వేరవేరుగా వేస్తూ రోజు వచ్చే గ్రామపంచాయతీ ట్రాక్టర్‌లో వేయాలని అన్నారు

.పేదలకు సేవ చేసినప్పుడే జీవితంలో నిజమైన తృప్తి

కౌన్సిలర్ ధర్మవరం బ్రహ్మం

సిద్దిపేట అర్బన్, మార్చి 8, ప్రభాతవార్త : పేదలకు సేవ చేసినప్పుడే జీవితంలో నిజమైనా తృప్తి లభిస్తుందని కౌన్సిలర్, స్వర్ణకార సంఘం అధ్యక్షులు, వెయిట్‌లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ధర్మవరం బ్రహ్మం అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని గణేష్ నగర్‌కు చెందిన నవ వధూవు వివాహ నిమిత్తం పుస్తెమట్టెలు, గాజులు బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంపన్నులు పేదలను ఆదుకో వడానికి ముందుకు రావాలన్నారు. భవిష్యత్‌లో పేదలకోసం మరిన్ని సేవాకార్యక్రమాలు చేపడుతా మన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మణిదీప్‌రెడ్డి, సాగర్, రమేష్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

పుస్తెమట్టెలు బహుకరిస్తున్న దృశ్యం

స్వామి ఆశీస్సులతో దేవాలయ పునర్‌నిర్మాణం అద్భుతంగా జరగాలి

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

సిద్దిపేట రూరల్, మార్చి 8,ప్రభాతవార్త : జిల్లా కేంద్రంలోని ప్రశాంత్‌నగర్ శ్రీ బాలాంజనేయ స్వామి దేవాలయ పునర్ నిర్మాణానికి ఆదివారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి ఆశీస్సులతో దేవాలయ నిర్మాణం అద్భుతంగా జరగాలని, నా సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. దేవాలయ పునర్ నిర్మాణానికి పూనుకున్న యువజన సంఘాల నాయకులను ఆయన అభినం దించారు.

బాలంజనేయ స్వామి దేవాలయ పునర్ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న హరీష్‌రావు

దాచారంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

బెజ్జంకి, మార్చి 8, ప్రభాతవార్త : సిసి రోడ్ల నిర్మాణంతో గ్రామంలో రవాణా సౌకర్యం మెరుగుపడి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఉపయోగకరంగా ఉంటుందని సర్పంచ్ బైరా మనష రాజేందర్ అన్నారు. మండల పరిధిలోని దాచారం గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్ల నిర్మాణం, రూ.8 లక్షలతో నిర్మించ తలపెట్టిన అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపనచేసి మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రంనిర్మాణం ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం, ప్రాథమికవిద్య, ఆరోగ్య పరిరక్షణ వంటి సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. గ్రామాభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రతినిధులు ఒగ్గు దామోదర్, రత్నాకర్‌రెడ్డి, ఉప సర్పంచ్ దీటీ బాలనర్సు, పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ తిరుపతిరెడ్డి, కార్యదర్శి సురేషన, వార్డు సభ్యులు మహేష్, రాజు, మహేష్, శ్రావణి నరేష్, సోని, కవిత, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి సలహాలివ్వాలి

గ్రామ సభలో సర్పంచ్ కవిత

బెజ్జంకి, మార్చి 8, ప్రభాతవార్త : వేసవి కాలం దృష్ట్యా గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకుండా పారిశుద్య, వీధి దీపాలసమస్యల పరిష్కారానికి వార్డు సభ్యులు, ప్రజలు సలహాలివ్వాలని సర్పంచ్ ముక్కిస కవిత అన్నారు. మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి అనూష అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. అనంతరం ముందస్తుగా అంతర్జాతీయ మహిళ దినోత్సవం నిర్వహించారు. మహిళ వార్డు సభ్యులు, వీఓఎలు, అంగన్‌వాడీ టీచర్లు, పంచాయతీ కార్యదర్శి, మహిళ ఉపాధ్యాయులు, పారిశుద్ధ్య కార్మికులను సర్పంచ్ కవిత శాలువ కప్పి ఘనంగా సత్కారించారు.

రైతుబంధు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ మండల యువత అధ్యక్షులు సంతోష్ రావు విమర్శలు...

కొల్చారం, మార్చి 8, ప్రభాతవార్త : కొల్చారం మండలం బిఆర్ఎస్ పార్టీ యువత అధ్యక్షులు కొనపూర్ సంతోష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ సందర్భంగా శనివారం సంతోష్ రావు మాట్లాడుతూ ఎన్నికలు సమీపించినప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుబంధు గుర్తుకు వస్తుందని సంతోష్ రావు ఆరోపించారు. రైతుల సంక్షేమం గురించి పెద్ద ఎత్తున హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

నార్సింగి, మార్చి 8, ప్రభాతవార్త : నార్సింగి మండల కేంద్రంలో బట్టలు ఆరబెట్టే క్రమంలో విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై సృజన తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ మండలం అత్వెల్లి గ్రామానికి చెందిన శ్యాంసుందర్ రెడ్డి (40) తన భార్య భార్గవి తరపున బంధువుల పెళ్లి కోసం ఈ నెల 5 న కుటుంబంతో కలిసి నార్సింగి గ్రామానికి వచ్చాడు. ఆదివారం తేదీ 8 ఉ 10:30 ప్రాంతంలో స్నానం అనంతరం ఇంటి ముందు ఉన్న తమ్మారెడ్డి భూపాల్ రెడ్డి ఇంటి వద్ద జీ.ఐ వైర్ పై దుస్తులు ఆరబెట్టేందుకు వైర్‌పై వేస్తుండగా విద్యుత్ షాక్ తగిలింది. గమనించిన తమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి స్థానికులు వెంటనే అతన్ని విడిపించి పట్టణంలో ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జీ.ఐ వైర్ కు విద్యుత్ కనెక్షన్ ఇవ్వడం ప్రమాదమని తెలిసినా నిరక్ష ్యంగా విద్యుత్ కనెక్షన్ ఇవ్వడం వల్లే తన భర్త మృతి చెందాడని మృతుడి భార్య చేసిన ఫిర్యాదు మేరకు తమ్మారెడ్డి భూపాల్ రెడ్డి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సృజన తెలిపారు.

పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ వాడొద్దు

చిన్నశంకరంపేట, మార్చి 8, ప్రభాతవార్త:
పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ వాడొద్దని మండల పరిధి ఖాజాపూర్ గ్రామ సర్పంచి మన్నే బాలస్వామి అన్నారు. ఆదివారం నాడు గ్రామంలో పారిశుద్ద కార్మికులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే నష్టాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వల్ల జరిగే పర్యావరణ కాలుష్యం, ఆరోగ్య సమస్యలు, భూగర్భ జలాలపై ప్రభావం వంటి అంశాలపై గ్రామస్థులకు వివరించారు. త్వరలో జరిగే గ్రామసభలో ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దడానికి తీర్మాణం చేయనున్నట్లు సర్పంచి బాలస్వామి తెలిపారు.

మురుగు కాలువల్లో చెత్త వేయవద్దు

చైర్ పర్సన్ దండి లక్ష్మికొమురయ్య

హుస్నాబాద్ టౌన్, మార్చి 8, ప్రభాతవార్త : పట్టణ ప్రజలు మురుగు కాలువల్లో చెత్త వేయవద్దు అని మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మికొమురయ్య అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ అధికారులు చెత్త విభజనపై పట్టణంలోని 18, 19 వార్డులలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దండి లక్ష్మి ్మ మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ తమ ఇళ్లలో ఉత్పత్తి అయ్యే చెత్తను తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన చెత్తగా వేరుచేసి పురపాలక సంఘ వాహనానికి అందించాలని సూచించారు. డ్రైనేజీలలో చెత్త వేయడం వల్ల కాలువలు మూసుకుపోయి అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశముందని పేర్కొన్నారు. అలాగే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి పౌరుడి బాధ్యత అని, ప్రతి ఒక్కరు స్వచ్ఛతలో భాగస్వాములై హుస్నాబాద్‌ను స్వచ్ఛ హుస్నాబాద్‌గా తీర్చిదిద్దాలని కోరారు. అనంతరం అధికారులు పట్టణంలోని డిఆర్‌సిసి కేంద్రం, కంపోస్టు షెడ్లను పరిశీలించి నిర్వహణపై సూచనలు ఇచ్చారు.